సాక్షి 24|7

ప్రకాశం

గురువారం 4-1-2018

అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య 7లో

చదువు తీసి వేదికపై పెట్టు 6లో

పెట్టుబడిదారుల కొమ్ముకాస్తున్న ప్రభుత్వాలు 3లో

ప్రయోగాలకు సిద్ధం

కనిగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ల్యాబ్



- ఫిబ్రవరి 1 నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్
- జిల్లాలో హాజరుకానున్న 20 వేల మంది విద్యార్థులు
- పరికరాలు, కెమికల్స్ కోసం కాలేజీకి రూ.80 వేలు కేటాయింపు
- వేధిస్తున్న ల్యాబ్ అసిస్టెంట్‌ల కొరత
- గెస్ట్ లెక్చరర్లతో సర్దుతున్న ప్రభుత్వం

ఒంగోలు:

ఇంటర్ ప్రయోగ పరీక్షలకు సర్వం సిద్ధం అవుతోంది. ఫిబ్రవరి 1 నుంచి 22వ తేదీవరకు రోజుకు రెండు పూటల ప్రయోగ పరీక్షలు నిర్వహించేందుకు ఇంటర్ మీడియట్ బోర్డు షెడ్యూలు ఇప్పటికే విడుదల చేసింది. మొత్తంగా కనీసం 20 నుంచి 22వేల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నారు. అయితే విద్యావిషయకాలకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం మాత్రం వాస్తవానికి విద్యార్థుల సంక్షేమంపై పెద్దగా దృష్టి సారించడంలేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఏళ్ల తరబడి కాలేజీలలో ఖాళీ అవుతున్న పోస్టులను భర్తీ చేయకపోగా గెస్ట్ లెక్చరర్ల పేరిట చేస్తున్న హడావుడి విద్యార్థులకు పెనుభారంగా మారుతోంది.

జిల్లాలో మొత్తం 30 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉన్నాయి. మద్దిపాడు, టంగుటూరు, సింగరాయకొండ, ఉలవపాడు, టంగుటూరు, కందుకూరు, కొండపి, మద్రిపూడి, పొన్నలూరు, పీసీపల్లి, కనిగిరి, పొదిలి, దర్శి, దొనకొండ, తాళ్లూరు, చీమకుర్తి, కంభం, అర్థవీడు, తురిమెళ్ల, కొమరోలు, వై.పాలెం, పెదదోర్నాల, త్రిపురాంతకం, సంతమాగులూరు, బల్లికురవ, యద్దనపూడి, మార్టూరు, అద్దంకి,

- మిగతా 2లో ▶

అందరికీ తాగునీటి భద్రత

- ఒక్కొక్కరికీ రోజుకు 70 లీటర్ల తాగునీరు
- రూ.2,024 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు
- జిల్లా వ్యాప్తంగా 2303 ప్రాంతాల్లో 542 పనులు
- కలెక్టర్ వి.వినయ్‌చంద్ వెల్లడి
- నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలతో సమీక్ష



తాగునీటి ప్రతిపాదనలపై ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ వి.వినయ్‌చంద్

ఒంగోలు టౌన్: జిల్లాలో ప్రతి ఒక్కరికీ తాగునీటి భద్రత కల్పించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం 2,024 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. బుధవారం సాయంత్రం స్థానిక క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వి. వినయ్‌చంద్ ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించారు. తాగునీటి ప్రతిపాదనలపై నియోజకవర్గాలవారీగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఒక్కరికీ రోజుకు 70 లీటర్ల మంచినీటిని సరఫరా చేయాలని

- మిగతా 2లో ▶

అయిందనిపించారు..



కారంచేడు మండలం కుంకలమర్రులో అర్జీలు స్వీకరిస్తున్న డీటీ వెంకటేశ్వరరావు (ఫైల్)

రెవెన్యూ డివిజన్	వచ్చిన అర్జీలు	ఆమోదించినవి	పరిష్కరించినవి
ఒంగోలు	6299	3317	72.28 శాతం
కందుకూరు	17837	11060	81.25 శాతం
మార్కాపురం	1923	1234	87.16 శాతం

- ◈ ఆశించిన ఫలితాలివ్వని 'రైతు సేవలో రెవెన్యూ శాఖ'
- ◈ జిల్లాలో రెండు నెలలకు పైగా సాగిన కార్యక్రమం
- ◈ 80 శాతం సమస్యలు పరిష్కరించినట్టు లెక్కలు
- ◈ గణాంకాలు ఘనం.. వాస్తవం అందుకు విరుద్ధం

ఒంగోలు టౌన్ :

రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం మమ అనిపించేసింది. రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలన్న ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం పెద్దగా ఫలితాలు ఇవ్వలేదు. యంత్రాంగం మాత్రం గణాంకాలను ఘనంగా ప్రభుత్వానికి నివేదించినప్పటికీ వాస్తవానికి అందుకు విరుద్ధంగా ఉన్నాయి. జిల్లాలో రెండు నెలలకుపైగా రైతు సేవలో రెవెన్యూ శాఖ తరంచి చివరకు అలసిపోయింది. గత ఏడాది అక్టోబర్ 9వ తేదీ నుంచి డిసెంబర్ 24వ తేదీ వరకు జిల్లాలో రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతుల నుంచి 26వేలకు పైగా అర్జీలు రాగా, వాటిలో 15 వేలకు పైగా అర్జీలను ఆమోదించారు. అందులో 79.52 శాతం అర్జీలను పరిష్కరించినట్లు జిల్లా రెవెన్యూ యంత్రాంగం ప్రకటించింది.

ముందస్తు ప్రచారం లేదు..

రైతు సేవలో రెవెన్యూశాఖ సత్ఫలితాలు ఇవ్వకపోవడానికి ప్రధాన కారణం ముందస్తు ప్రచారం లేకపోవడమే. ఏ రోజు ఏ గ్రామంలో ఈ కార్యక్రమం జరుగుతుందో ముందురోజు దండోరా వేసి తెలియజేయాలని జిల్లా యంత్రాంగం

- మిగతా 2లో ▶

గవినివారిపాలెంలో ఆర్డీవో విచారణ



సుబ్బులు కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీనివాసరావు

చీరాల రూరల్ : జిల్లాలో సంచలనం సృష్టించిన గిరిజన మహిళ దేవర సుబ్బులు హత్యకు దారితీసిన వివాదస్పద స్థలాన్ని ఒంగోలు ఆర్డీవో కమ్మ శ్రీనివాసరావు బుధవారం దళిత, ప్రజా సంఘాలు, పోలీసులు సమక్షంలో పరిశీలించారు. గవినివారిపాలేనికి వెళ్లి సుబ్బులు తల్లి ఆదిలక్ష్మమ్మ, కూతురు నాగలక్ష్మి, కుమారుడు నాగరాజులను విచారించారు. స్థలాన్ని సర్వేయర్‌తో కొలిపించారు. సుబ్బులు కుటుంబం ఉంటున్న స్థలం ప్రభుత్వ డొంక పోరంబోకు భూమిగా పేర్కొన్నారు. వారు 10 సెంట్లు ప్రైవేటు పట్టా భూమి ఆక్రమించినట్లు తమ పరిశీలనలో గుర్తించామన్నారు.

గిరిజన మహిళ అయినందున జీవో నంబర్ 95 ప్రకారం మృతురాలి కుటుంబీకులకు రూ. 8.25 లక్షల నగదును ప్రభుత్వం త్వరలోనే అందిస్తుందన్నారు. కుటుంబసభ్యులకు ఒక ప్రభుత్వ ఉద్యోగం అందిస్తామన్నారు. నెలకు రూ. 5 వేలు పెన్షన్ సౌకర్యం కూడా కల్పించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నేతలు జూలియన్, నాగేంద్రరావు, జయరాం, విజయ్‌సుందర్, మోహన్‌కుమార్‌ధర్మ తదితరులు ఆర్డీవోతో మాట్లాడుతూ సుబ్బులుపై దాడి చేసిన నక్కల రమేష్ అతని బంధువర్గం చేతిలో 250 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, దానిని పేదలకు పంచాలని కోరారు. ఆర్డీవో వెంట డీఎస్పీ డాక్టర్ ప్రేమ్‌కాజల్, తహశీల్దార్ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

ప్రయోగాలకు సిద్ధం

▶ మొదటి పేజీ తరువాయి

ఉప్పుగుండూరు, పామూరులలో ఈ కాలేజీలు ఉన్నాయి. ఏళ్ల తరబడి జిల్లా కేంద్రంలో కనీసం ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉండనే ఉంది. స్థానిక బండ్లమిట్ట ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఇంటర్ మీడియట్ విద్యను కూడా ఏర్పాటు చేయాలని గతంలో నిర్ణయించినా టీడీపీ హయాంలో ఈ వ్యవహారం ఎక్కడవేసిన గొంగళి అక్కడనే అన్న చందంగా మారింది. ఈ నేపథ్యంలో గత ఏడాది నుంచి ప్రాక్టికల్ పరీక్షలు జంబ్లింగ్ సిస్టంలో జరుగుతుండడంతో ఈ వ్యవహారం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సైతం ప్రహసనంగా మారింది.

వేధిస్తున్న ల్యాబ్ అసిస్టెంట్‌ల కొరత:

ప్రయోగశాలలు ఉన్నచోట లెక్చరర్‌కు సహాయ సహకారాలు అందించేందుకు, ల్యాబ్‌లోని పరికరాలు పాడవకుండా వాటిని తగు విధంగా నిల్వ ఉంచడం, శుభ్రంగా ఉంచుకునేందుకు ల్యాబ్ అసిస్టెంట్‌లు సహాయపడతారు. కానీ ఏళ్ల తరబడి పోస్టులను భర్తీ చేయకపోవడంతో చివరకు లెక్చరర్లే వీటి నిర్వహణా బాధ్యతలను కూడా చూడాల్సి రావడంతో సమస్య ఏర్పడింది. ఇటీవలి కాలంలో ప్రైవేటుకు విద్యార్థులు పోలోమనడంతో చాలా పరికరాలు పెట్టెలకే పరిమితమయ్యాయి. ఈ నేపథ్యంలో వాటిని తీసి శుభ్రం చేసి ప్రయోగ పరీక్షలకు ప్రభుత్వ కాలేజీలు సిద్ధం చేస్తున్నాయి. ఆ సెంటర్‌లో పరీక్షలు రాయాల్సిన విద్యార్థులు ఇతర కాలేజీలనుంచి వచ్చి కూడా కాలేజీ సమయంలో ఈ కేంద్రంలో ప్రయోగాలు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని ఇంటర్ బోర్డు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో విద్యార్థులకు సహాయకారిగా ఉండాలంటే తప్పనిసరిగా పూర్తిస్థాయి అధ్యాపకుడు అవసరం. కానీ ల్యాబ్ అసిస్టెంట్‌లతోపాటు చాలాచోట్ల రెగ్యులర్ లెక్చరర్లు కూడా లేకపోవడంతో పరీక్షలు సరే.. ముందు శిక్షణెక్కడ అన్న సమస్య ఉత్పన్నం అవుతుంది. ప్రైవేటు కాలేజీల యాజమాన్యాల నుంచి వ్యతిరేకత వస్తున్న నేపథ్యంలో ఇంటర్ మీడియట్ బోర్డు ప్రతి ప్రభుత్వ కాలేజికి రూ.80 వేలు చొప్పున నిధులు కేటాయించింది. ఈ మొత్తంతో అవసరమైన పరికరాలు, కెమికల్స్ కొనుగోలు చేసుకోవాలని ఆదేశించింది. అయితే త్రిపురాంతకంలో గదుల కొరత కారణంగా ల్యాబొరేటరీ ఎక్విప్‌మెంట్ కొనుగోలుకు సైతం అదికారులు వెనుకడుగు వేస్తుండడం గమనార్హం.

గెస్ట్ లెక్చరర్లతో ఉత్తమ ఫలితాలా..?

ఇదిలా ఉంటే గెస్ట్ లెక్చరర్లతో ఉత్తమ ఫలితాలు ఎలా సాధిస్తామంటూ విద్యార్థులు సైతం విమర్శలు గుప్పిస్తున్నారు. గెస్ట్ లెక్చరర్లను సైతం కాలేజీలు తెరిచిన తరువాత ఎప్పటికో గాని భర్తీ చేయడంలేదని, వారు కేవలం తమకు కేటాయించిన గంట సమయాన్ని వినియోగించడానికే ఆసక్తి చూపుతున్నందున తమకు సమయం సరిపోవడంలేదనేది విద్యార్థుల వాదన. లెక్చరర్‌కు రూ.80వేల నుంచి లక్ష రూపాయల వరకు నెలకు జీతం ఇవ్వాల్సి వస్తున్న నేపథ్యంలో కేవలం పదివేలతో సరిపుచ్చుదామనుకున్న ప్రభుత్వం గెస్ట్ లెక్చరర్‌కు గంటకు రూ.150 చొప్పున కేటాయించడంతో వారు సబ్జక్టును బోధించేందుకే కాలం సరిపోతోంది. ఈ నేపథ్యంలో ప్రాక్టికల్స్‌పై పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చే అవకాశం ఉండటం లేదు. కనీసం గెస్ట్ లెక్చరర్‌కు నెలకు గరిష్టంగా రూ.10వేలు అన్న విధానాన్ని తొలగించి కనీసం రోజుకు రెండు గంటలు ల్యాబ్‌కు కూడా అందుబాటులో ఉండే విధంగా మార్చాలని, లేదా పూర్తిస్థాయిలో పర్మినెంట్ అధ్యాపకులను, ల్యాబ్ అసిస్టెంట్‌లను కేటాయిస్తేనే పూర్తి న్యాయం చేసినట్లవుతుందన్న వాదన వినిపిస్తోంది.

ప్రాక్టికల్ సెంటర్ ఇవ్వాలి..



మా కాలేజిలో ప్రాక్టికల్ సెంటర్ లేదు. దీంతో మార్టూరు వెళ్లి ప్రయోగ పరీక్షలకు హాజరుకావాల్సి వస్తోంది. పబ్లిక్ పరీక్షలకైతే ఎలాగో వేరే కాళాశాలకు వెళ్తున్నాం. ప్రయోగ పరీక్షల సెంటరైనా మా కాలేజిలోనే ఏర్పాటు చేయాలి.

– ***తంగిరాల శిరీష***, సీనియర్ ఇంటర్, చెన్నుపల్లి, అద్దంకి మండలం

నమ్మకం వచ్చింది..



వచ్చేనెలలో జరగనున్న పాక్టికల్స్‌కు ఇప్పటి నుంచి సిద్ధం అవుతున్నాం. ప్రాక్టికల్స్ ఎలా చేయాలో, వాటికి సంబంధించిన నైపుణ్యాలపై ఏడాది ముందు నుంచే మా కాలేజీ అధ్యాపకులు అవగాహన కల్పిస్తున్నారు. దీంతో పరీక్షల ప్రతిభ కనబర్చగలననే నమ్మకం వచ్చింది.

–**అంకమ్మరావు**, సీనియర్ ఇంటర్, మద్దిపాడు

ప్రాక్టికల్స్‌కు ఇబ్బంది లేదు



ప్రయోగశాల ల్యాబ్‌కు సంబంధించిన అన్ని పరికరాలు, రసాయనాలు ఉన్నాయి. మరికొన్ని పరికరాలు కూడా కొనుగోలు చేశాం. ఇంటర్ ప్రాక్టికల్స్‌కు ఎలాంటి ఇబ్బందులు లేవు. సబ్జెక్టులతో పాటు ఆయా పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రయోగాలను కూడా ఎప్పటికప్పుడు విద్యార్థులతో చేయిస్తున్నాం.

– **షేక్ చాంద్‌బాషా**, ఫిజిక్స్ లెక్చరర్, మార్టూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల

అయిందనిపించారు..

▶ మొదటి పేజీ తరువాయి

ఆదేశాలు జారీ చేసినప్పటికీ క్షేత్ర స్థాయిలో పెద్దగా పట్టించుకోలేదు. పైపెచ్చు ఆ సమయంలో జిల్లాలో ఒకరకమైన వర్షాలు కురవడంతో రైతులు పొలం పనుల్లో నిమగ్నమయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొని తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని అనుకున్న రైతులకు కార్యక్రమం గురించి తెలియేకపోవడంతో ఎక్కువ మంది హాజరు కాలేకపోయారు. కొన్నిచోట్ల రైతులు పెద్ద సంఖ్యలో హాజరైనప్పుడు రెవెన్యూ బృందాలు హడావుడిగా రికార్డులను బయటకు తీసి తమవద్ద ఉన్న సమాచారాన్ని పోలుస్తూ వారిని మభ్య పెట్టేందుకు ప్రయత్నించారన్న విమర్శలు వినిపించాయి.

సర్వే సమస్యలు మూడంకెలకు మించి లేవా..?

భూములకు సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో సర్వేకు సంబంధించినది అగ్రభాగంలో ఉన్నాయి. ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో, తహసీల్దార్ కార్యాలయాల్లో నిర్వహించే మీకోసం కార్యక్రమంలో సర్వేకు సంబంధించిన సమస్యలే అధికంగా వస్తుంటాయి. రెవెన్యూ సమస్యలపై ప్రత్యేకంగా నిర్వహించిన రైతు సేవలో రెవెన్యూ శాఖలో సర్వేకు సంబంధించిన అర్జీలు మూడు అంకెలకు మించి ఉండకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. జిల్లాలో నిర్వహించిన రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో 26 వేలకు పైగా అర్జీలు రైతుల నుంచి వచ్చాయి. వాటిలో 15 వేలకు పైగా అర్జీలను ఆమోదించారు. వీటిలో సర్వేకు సంబంధించిన అర్జీలు 419 మాత్రమే ఉండటం గమనార్హం. వాస్తవానికి సర్వేకు సంబంధించిన సమస్యలు ఇటీవల కాలంలో బాగా పెరిగిపోయాయి. ఆ సమస్యలపై రెవెన్యూ యంత్రాంగం పెద్దగా దృష్టి సారించిన దాఖలాలు కనిపించడం లేదు. రైతు సేవలో రెవెన్యూ శాఖకు మండల తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి, కంప్యూటర్ ఆపరేటర్‌తో గ్రామసభలకు హాజరు కావలసి ఉంటుంది. అనేక మండలాల్లో తహసీల్దార్లు లేకుండానే కార్యక్రమాన్ని ముగించేశారు. రెవెన్యూ రికార్డులతో హాజరు కావాల్సి ఉన్నప్పటికీ అనేకచోట్ల అరకొర రికార్డులతోనే సరిపుచ్చేశారు.

14 మండలాల్లో 100 శాతం పరిష్కారం..

రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో జిల్లాలోని 14 మండలాల్లో మాత్రం 100 శాతం సమస్యలను పరిష్కరించినట్లు యంత్రాంగం లెక్కలు తేల్చింది. అద్దంకి, మద్దిపాడు, యద్దనపూడి, సంతనూతలపాడు, దర్శి, పొదిలి, మర్రిపూడి, ముండ్లమూరు, అర్ధవీడు, కొమరోలు, గిద్దలూరు, దోర్నాల, పెద్దారవీడు, బేస్తవారపేట మండలాల్లో 100 శాతం సమస్యలను పరిష్కరించనిట్లు గణాంకాలు వెలడిస్తున్నాయి. డివిజన్ల వారీగా చూసుకుంటే ఒంగోలు రెవెన్యూ డివిజన్‌లో నిర్వహించిన రైతు సేవలో రెవెన్యూ శాఖకు 6299 అర్జీలు రాగా, వాటిలో 3317అర్జీలను ఆమోదించి 72.28 శాతం పరిష్కరించారు. కందుకూరు రెవెన్యూ డివిజన్‌లో 17837 అర్జీలు రాగా, వాటిలో 11060 అర్జీలను ఆమోదించి అందులో 81.25 శాతం అర్జీలను పరిష్కరించారు. మార్కాపురం రెవెన్యూ డివిజన్‌లో 1923 అర్జీలు రాగా, 1234 అర్జీలను ఆమోదించి అందుఓ 87.16 శాతం అర్జీలను పరిష్కరించినట్లు ప్రభుత్వానికి నివేదించారు.

అందరికీ తాగునీటి భద్రత

▶ మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇందుకోసం ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్లు ఎక్స్‌టెర్నల్లీ ఎయిడెడ్ ప్రాజెక్టు(ఈఏపీ) కింద ఇచ్చేందుకు ప్రతిపాదనలు తయారుచేసి పంపాల్సి ఉందన్నారు. ఆ ప్రకారంగా జిల్లాలోని 2303 ఆవాస ప్రాంతాల్లో 542 పనులు చేపట్టేందుకు 2024.54 కోట్ల రూపాయల అంచనాతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. శాసనసభ్యుల అభిప్రాయాలను కూడా తెలుసుకొని ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతామని చెప్పారు. ఈ సమావేశంలో సంతనూతలపాడు, అద్దంకి, కందుకూరు, కొండపి, గిద్దలూరు, కనిగిరి, పరుచూరు, యర్రగొండపాలెం శాసనసభ్యులు ఆదిమూలపు సురేష్, గొట్టిపాటి రవికుమార్, పోతుల రామారావు, బాలవీరాంజనేయస్వామి, ముత్తుముల అశోక్‌రెడ్డి, కదిరి బాబూరావు, ఏలూరి సాంబశివరావు, పాలపర్తి డేవిడ్‌రాజు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ సంజీవరెడ్డి, ఈఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడిదారుల కొమ్ముకాస్తున్న ప్రభుత్వాలు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



విప్లవ గీతాలు ఆలపిస్తున్న కళాకారులు



ప్రదర్శనలో రామకృష్ణ, వెంకయ్య, ఇతర నాయకులు

పామూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య ప్రజల సంక్షేమాన్ని గాలికొదలి పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారుల కొమ్ముకాస్తున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ధ్వజమెత్తారు. పట్టణంలోని ఆర్అండ్బీ బంగ్లా వద్ద సీపీఐ కనిగిరి నియోజకవర్గ ద్వితీయ మహాసభలను జిల్లా కార్యవర్గ సభ్యుడు సయ్యద్ మౌలాలీ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రామకృష్ణ మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో అప్పటి అధికార కాంగ్రెస్ పార్టీ రూ.కోట్ల అవినీతి ఊబిలో కూరుకుపోయిందని, తాము అధికారంలోకి వస్తే అవినీతిని కడిగేస్తామని నరేంద్రమోదీ చెప్పి మోసపూరితంగా అధికారంలోకి వచ్చారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో విదేశాల్లో దాచిన నల్లధనాన్ని తీసుకొస్తామని, ఒక్కో కుటుంబానికి రూ.15 లక్షల చొప్పున ఖాతాల్లో జమచేస్తామని చెప్పిన మోదీ.. అధికారం చేపట్టి మూడున్నరేళ్లయినా నల్లధనాన్ని వెలికి తీయలేకపోయారన్నారు. చిన్నా, చితక అప్పులు తీర్చలేదంటూ ప్రజల ఆస్తులు వేలం వేసే బ్యాంకులు, ప్రభుత్వం రూ.9 వేల కోట్లు బ్యాంకులకు ఎగ్గొట్టిన విజయ్మాల్యా లండన్లో సరదాలు చేసుకుంటుంటే నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గు చేటన్నారు. కేంద్ర, రాష్ట్రాల ప్రజావ్యతిరేక విధానాలతో సామాన్య ప్రజలు నానా అగచాట్లు పడుతుంటే పాలకులు, పెట్టుబడిదారులు పండగ చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసి, రైతన్నలను దగా చేసే రైతు వ్యతిరేక ప్రభుత్వాలుగా చరిత్రలో నిలిచాయన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ మూడున్నరేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చాడని ప్రశ్నించారు. కేంద్రంలో బీజేపీ గద్దెనెక్కిన తర్వాత దళితులు, మైనారిటీలు, కేంద్ర ప్రభుత్వ అక్రమాలను ప్రజలకు తెలిపే జర్నలిస్టులపై భౌతిక దాడులకు దిగుతున్నారని, ఇలాంటి సంఘటనలు భారత జాతికే అవమానమన్నారు.

కేంద్రానికి చంద్రబాబు దాసోహం

ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు రైతులు, డ్వాక్రా మహిళలు, చేనేతదారులకు బేషరతుగా రుణమాఫీ చేస్తామని నమ్మబలికి గద్దెనెక్కిన తర్వాత ఆ హామీలను తుంగలో తొక్కారని రామకృష్ణ మండిపడ్డారు. ప్రపంచస్థాయి రాజధానిని నిర్మిస్తామని చెబుతూ రోజుకో దేశ నమూనా చూపడం హాస్యాస్పదమని, నూతన రాజధానికి భూమిపూజ చేసి అమరావతిలో నేడు పిచ్చిచెట్లు, తాత్కాలిక భవనాలు తప్ప ఏమీలేవన్నారు. రాష్ట్ర విభజన సమయంలో కేంద్రం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి ఆదుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కేసులకు భయపడి కేంద్రానికి దోసోహమయ్యాడని ఎద్దేవా చేశారు. హోదాకాదు, ప్యాకేజీ ఇస్తామని చెప్పిన కేంద్రం నేడు ప్యాకేజీకి కూడా మంగళంపాడే విధంగా ఉందన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలను చంద్రబాబు సంతలో పశువుల్లాగా కొనుగోలు చేస్తూ రాజకీయాలు భ్రష్టుపట్టిస్తున్నాడని మండిపడ్డారు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ రూ.200 కోట్లు ఖర్చు చేసి గెలిచిందని రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకయ్య, జిల్లా కార్యదర్శి అరుణ మాట్లాడుతూ రాష్ట్రంలో ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, పేదల పరిస్థితి దుర్భరంగా ఉందన్నారు. అగ్రిగోల్డ్ వంటి సంస్థలు ప్రజలను మోసం చేస్తే బాధితుల గోడును పట్టించుకోవడంలో ప్రభుత్వ తీరు సరిగాలేదని మండిపడ్డారు. వెలిగొండను త్వరితగతిన పూర్తి చేసి కరువు నివారించాలని కోరారు. తొలుత కందుకూరు రోడ్డు కామ్రేడ్ మస్తానయ్య స్థూపం నుంచి పట్టణంలోని ప్రధాన వీదుల్లో ప్రదర్శన నిర్వహించారు. కళాబృందం ఆలపించిన విప్లవ గీతాలు అలరించాయి. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మన్నేపల్లి లక్ష్మీనారాయణ, డివిజన్, మండల కార్యదర్శులు వై.రవీంద్రబాబు, సయ్యద్ యాసిన్, నీరుకట్టు నాయబ్రసూల్, వై.పెదమస్తాన్, వజ్రాల సుబ్బారావు, టి.మాలకొండయ్య, పి.మాలకొండయ్య పాల్గొన్నారు.

చెల్లని చెక్కు కేసులో జైలుశిక్ష

ఒంగోలు సెంట్రల్: చెల్లని చెక్కు కేసులో ఏడాది జైలుశిక్ష, రూ.12.10 లక్షల జరిమానా విధిస్తూ ఒంగోలు స్పెషల్ ఎక్సైజ్ కోర్టు మేజిస్ట్రేట్ ఎం.సుధ బుధవారం తీర్పు చెప్పారు. అందిన వివరాల ప్రకారం.. ఒంగోలుకు చెందిన జి.జానకీరామ్ వద్ద ఎస్.అశోక్ తన వ్యక్తిగత అవసరాల కోసం 2013 అక్టోబర్ 12న రూ.12 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. ఆ అప్పు తీర్చేందుకు 2015లో ఓ చెక్కు జానకీరామ్కు ఇచ్చాడు. ఆయన చెక్కును బ్యాంకులో జమ చేయగా నగదు నిల్వ లేదని వెనక్కి వచ్చింది. తాను మోసపోయానని గ్రహించి కోర్టులో కేసు వేశాడు. నేరం రుజువు కావడంతో అశోక్కు జడ్జి ఏడాది జైలుశిక్షతో పాటు రూ.12.10 లక్షల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

మహాపాదయాత్రను జయప్రదం చేయాలి

డీసీసీ అధ్యక్షుడు ఈదా సుధాకర్రెడ్డి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఒంగోలు సబర్బన్: పోలవరం ప్రాజెక్టు సాధన కోసం పీసీసీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డి ఈ నెల 7 నుంచి 10వ తేదీ వరకు చేస్తున్న మహాపాదయాత్రను జయప్రదం చేయాలని డీసీసీ అధ్యక్షుడు ఈదా సుధాకర్రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం స్థానిక డీసీసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర విభజన సందర్భంగా పోలవరం ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వమే పూర్తి చేస్తుందని చట్టంలో కాంగ్రెస్ పొందుపరిచిందని ఈదా గుర్తు చేశారు. 2014 సాధారణ ఎన్నికల సందర్భంగా బీజేపీ, టీడీపీలు ప్రజలకు తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాయని, పోలవరం ప్రాజెక్టుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. 2018 నాటికి పోలవరాన్ని ప్రధాని నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు పూర్తి చేస్తామని చెప్పారన్నారు. ఇప్పుడు మళ్లీ మాట మార్చి ప్రాజెక్టు అంచనాలు 400 శాతం పెంచి నిధులు దుర్వినియోగం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. మహాపాదయాత్రను జయప్రదం చేయాలని సుధాకర్రెడ్డి కోరారు. అద్దంకి ఇన్చార్జి సీతారామాంజనేయులు, పీసీసీ కార్యదర్శులు యాదాల రాజశేఖర్, గాదె లక్ష్మీరెడ్డి, ఎస్కే రసూల్, పి.యుగంధర్, బి.శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరావు, చిన్ని రావు, బుజ్జి, టి.హనుమంతురావు పాల్గొన్నారు.

నిత్యావసరాలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలి

ఒంగోలు టౌన్: పెరిగిన నిత్యావసరాల ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలని కోరుతూ ఒంగోలు నగర ముఠా కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎస్డీ సర్దార్ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ప్రతి మూడేళ్లకు ఒకసారి యాజమాన్య వర్గాలు కార్మికులతో చర్చలు జరిపి కూలీ రేట్లు పెంచుకుంటూ ఒప్పందం కుదుర్చుకుంటున్నాయని, మూడేళ్ల నుంచి కూలీ రేట్లు ఒప్పందం జరగలేదన్నారు. ప్రస్తుతం పెరిగిన నిత్యావసరాల ధరలతో పోలిస్తే కూలీ రేట్లు చాలా తక్కువగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అందించే కూలీతో కుటుంబాలు కూడా గడవని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పీవీఆర్ చౌదరి మాట్లాడుతూ కార్మికులు రోజుకు పదిహేను గంటలు పనిచేస్తే కుటుంబం గడవటం కష్టంగా ఉందన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఒక కుటుంబం గడవాలంటే 26 వేల రూపాయలు అవసరం అవుతాయన్నారు. కార్మికుల కూలీ రేట్లు పెంచకుండా పాత రేట్లు ఇవ్వడం వల్ల వారి మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీ రేటు 60 శాతం పెంచాలని డిమాండ్ చేశారు. ముఠా కార్మిక సంఘం అధ్యక్షుడు కందుకూరి సుభాన్నాయుడు అధ్యక్షతన జరిగిన ధర్నాలో నాయకులు ఎస్కే మస్తాన్, సీహెచ్ వెంకటేశ్వర్లు, యూ.వెంకటేశ్వర్లు, బి.సుబ్బారావు, బ్రహ్మారెడ్డి, శ్రీను, ఆనంద్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

ఒంగోలు సెంట్రల్: ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉపవాస దీక్షలను మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు ఎస్.రవిరాజు మాదిగ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధనకు అఖిల పక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లాలని కోరారు. హైదరాబాద్లో శాంతి యుతంగా దీక్ష చేస్తున్న మంద కృష్ణమాదిగను అరెస్టు చేయడం అన్యాయమని, ఆయన్ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కె.సుజన్మాదిగ, బి.ప్రేమానందం మాదిగ పాల్గొన్నారు.

జేఎంబీ చర్చి నూతన కమిటీ ఎన్నిక

ఒంగోలు కల్చరల్: స్థానిక జేఎంబీ చర్చి స్టాండింగ్ కమిటీ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. కమిటీ ప్రెసిడెంట్గా పి.జయరావు, కార్యదర్శిగా టి.తిమోతి, కోశాధికారిగా ఎస్.నిర్మలాకుమారి, సభ్యులుగా కె.రవికుమార్, వై.ప్రతాప్కుమార్లు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి పలువురు అభినందనలు తెలిపారు.

24 గంటల విద్యుత్ సరఫరాయే లక్ష్యం

ఏపీ ట్రాన్స్కో ఎస్ఈ సుందరబాబు



డైరీ, క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్న ఎస్ఈ సుందరబాబు, అధికారులు

ఒంగోలు సబర్బన్: విద్యుత్ సరఫరా 24 గంటల పాటు ఇవ్వడమే లక్ష్యంగా ట్రాన్స్కో పని చేస్తున్నట్లు ఏపీ ట్రాన్స్కో జిల్లా ఇన్చార్జి ఎస్ఈ వై.సుందరబాబు పేర్కొన్నారు. స్థానిక మంగమూరు రోడ్డు సమీపంలోని 220 కేవీ సబ్స్టేషన్లో బుధవారం సాయంత్రం ట్రాన్స్కో అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. కందుకూరు మండలం దివివారిపాలెంలో నూతనంగా నిర్మిస్తున్న 220 కేవీ సబ్స్టేషన్ మార్చికల్లా పూర్తవుతుందని చెప్పారు. అధికారులు, కాంట్రాక్టర్లకు ఆయన దిశానిర్దేశం చేశారు. దివివారిపాలెంలో సబ్స్టేషన్ పూర్తయితే కందుకూరు, కొండపి, కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 132 కేవీ సబ్స్టేషన్లకు విద్యుత్ సరఫరా చేసేందుకు ఏప్రిల్కల్లా విద్యుత్ లైన్లు వేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో 220 కేవీ సబ్స్టేషన్ల పరిధిలో ఎలాంటి అవాంతరాల్లేకుండా విద్యుత్ సరఫరా కోసం పూర్తి స్థాయిలో సిబ్బంది పని చేస్తున్నారని వివరించారు. విద్యుత్ టవర్లు ఉన్న లైన్లలో ఎప్పటికప్పుడు తమ సిబ్బంది పర్యవేక్షణ చేస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఏపీ ట్రాన్స్కోకు సంబంధించిన ఏపీఎస్ఈబీ ఇంజినీర్స్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీఎస్ఈబీ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కె.ప్రసన్నకుమార్, పి.సుదీప్ ఇజ్రాయిల్, ఎం.మధుసూదనరెడ్డి, సంజీవరెడ్డి, స్వామినాయక్, శ్రీనివాస్, పీవీ రావు, బీవీ శేషారెడ్డితో పాటు డీఈ టెక్నికల్ శ్రీనివాస్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్లు సంజీవరెడ్డి, విశ్వేశ్వరరావు, మురళీ, సత్యప్రసాద్, సురేంద్ర, అమీన్ రహంతుల్లా, కిశోర్, బాబూరావు, అసిస్టెంట్ ఇంజినీర్లు రాజు, ఫణి, రామకృష్ణ, శరత్, అజాంద్, శ్రీను, రామాంజనేయులు, ఏడుకొండలు పాల్గొన్నారు.

భవిష్యం



మేషం: పనులు ముందుకు సాగక నిరాశ చెందుతారు. ధనవ్యయం. అనారోగ్య సూచనలు. బంధు వర్గంతో విభేదాలు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: ప్రముఖుల నుంచి పిలుపు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకం. పలుకుబడి పెరుగుతుంది. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.

మిథునం: మిత్రులే శత్రువులుగా మారతారు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. శ్రమ తప్పదు. పనుల్లో అవరోధాలు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

కర్కాటకం: దూరప్రాంతాల నుంచి శుభవార్తలు. వాహనయోగం. భూవివాదాల పరిష్కారం. ఆస్తి విషయంలో ఒప్పందాలు. వృత్తి,వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

సింహం: పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక ఇబ్బందులు. రుణదాతల ఒత్తిడులు. మిత్రులతో వివాదాలు. వృత్తి,వ్యాపారాలు నిరాశ పరుస్తాయి.

కన్య: కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో ఆదరణ. వస్తు, వస్త్రలాభాలు. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

తుల: ఇంటర్వ్యూలలో విజయం. ఆప్తుల సలహాలు పాటిస్తారు. పాతమిత్రుల కలయిక. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల వాతావరణం.

వృశ్చికం: రుణదాతల ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా సమస్యలు. బంధువుల తాకిడి పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

ధనుస్సు: శ్రమ తప్ప ఫలితం ఉండదు. పనుల్లో జాప్యం జరిగే అవకాశం ఉంది. రాబడికి మించి ఖర్చులు అవుతాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

మకరం: మిత్రుల సలహాలు పాటిస్తారు. సంఘంలో గౌరవం. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. వస్తు లాభాలు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

కుంభం: గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు,సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

మీనం: కొన్ని కార్యక్రమాలు హఠాత్తుగా విరమిస్తారు. శ్రమాధిక్యం. నిర్ణయాలు మార్చుకుంటారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలలో స్వల్ప లాభాలు. ఉద్యోగులకు నిరుత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

ఎమర్జన్సీ సర్వీసులు

పోలీస్ కంట్రోల్‌రూం	100
ఉమెన్ హెల్ప్‌లైన్	1091
ఫైర్ స్టేషన్	101 , 08592-231101
చైల్డ్‌లైన్	1098
అత్యవసర వైద్యసహాయం	108
ప్రాథమిక వైద్య సలహా కోసం	104
కరెంట్ కాల్ సెంటర్	08592-283174
ఎలక్ట్రిసిటీ ఫిర్యాదుల విభాగం	1912
ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయం ఫిర్యాదుల విభాగం	08592-233072, 234351
రైల్వే ఎంక్వయిరీ	139
ఆర్టీసీ ఎంక్వయిరీ	08592-32676 లేదా 9959225704

ఒంగోలు నగరంలోని హాస్పిటల్స్

సంఘమిత్ర హాస్పిటల్	08592-234599
వెంకట రమణా నర్సింగ్‌హోం	08592-282729
అమృత హార్ట్ హాస్పిటల్	08592-234419
ప్రసాద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్	08592-232002
నల్లూరి నర్సింగ్‌హోం	08592-233006
విజయ హాస్పిటల్	08592-221221
హెచ్‌సీజీఎంఎన్ఆర్ క్యాన్సర్ హాస్పిటల్	9515125354
రిమ్స్	08592-233309
శ్రీసాయిధీరజ్ నర్సింగ్‌హోం	08592-223434
కార్తికేయ కార్డియాక్ సెంటర్	08592-233111
చందమామ పిల్లల వైద్యశాల	08592-223036
మానస తల్లీపిల్లల వైద్యశాల	08592-220889
సాయివీణ చిల్డ్రన్స్ హాస్పిటల్	08592-282087
అమ్మ చిల్డ్రన్స్ హాస్పిటల్	08592-231473
రవి చిన్న పిల్లల వైద్యశాల	08592-230900
దుర్గానర్సింగ్‌హోం	08592-282869
లైపో హాస్పిటల్స్	9160905690
నామినేని దంత వైద్యశాల	08592-283122
గౌతమి దంత వైద్యశాల	9848674903
సీవీఆర్ దంత వైద్యశాల	08592-282285
గుమ్మడి చెస్ట్‌హాస్పిటల్	08592-234474
విజయ వైద్యశాల	08592-223332
శ్రీలహరి స్పీచ్ అండ్ హియరింగ్ క్లినిక్	08592-650566
శ్రీఆయుష్ ఆయుర్వేద సూపర్‌స్పెషాల్టీ హాస్పిటల్	08592-283503
శ్రీ వెంకటేశ్వర ఫిజియోకేర్ హాస్పిటల్	9059531277

నగరపాలక సంస్థ, నగర పంచాయతీ కమిషనర్‌లు

ఒంగోలు కమిషనర్	ఎస్.వెంకటకృష్ణ	9849905839
కందుకూరు	ఎ.వెంకటేశ్వర్లు	9849907336
మార్కాపురం	ఎస్‌కె.ఫజులుల్లా	9849907259
చీరాల	బ్రహ్మయ్య	9849907327
చీమకుర్తి	ఎ.ఆదినారాయణ	9849905839
గిద్దలూరు	ఎ.శంకరరావు	8978382340
అద్దంకి	డి.వి.ఎస్.నారాయణరావు	8008559293
కనిగిరి	కె.వి.పద్మావతి	8978083453

కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్స్

ఏపీటెక్ కంప్యూటర్ ఎడ్యుకేషన్-	235098
క్యాట్ సెంటర్-	08592-310052, 9441010582
కంప్యూటర్ కేర్ సెంటర్-	235714
సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ ఇంటిగ్రేటెడ్-	233802
బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్-	234831, 230831, 227831, 233412
ఐ.ఎస్.టి. కంప్యూటర్ ఎడ్యుకేషన్-	280177
నెట్‌లాజిక్-	282588
అమూల్య ఇన్ఫోటెక్-	08592-224422, 98483 50379
గేట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్-	08592-329627
క్రియేటివ్ కంప్యూటర్ స్పేస్-	98853 96708, 99898 07708
మార్ష కంప్యూటర్స్-	08592-234867, 98851 65867, 92464 61741
నిట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ సెంటర్-	08592- 645478, 92464 63200

పిరమిడ్ కేంద్రం

పిరమిడ్ స్పిరిచ్యువల్ కేంద్రం-	94406 22244

పోలీసు అధికారులు

జిల్లా ఎస్పీ	9440627100 లేదా 286100
జిల్లా అదనపు ఎస్పీ	9440627101
ఒంగోలు డీఎస్పీ	9440627118
ఒంగోలు వన్‌టౌన్ సీఐ	08592-232333 లేదా 9440627119
ఒంగోలు టూటౌన్ సీఐ	08592-32674 లేదా 9440627121
ఒంగోలుతాలూకా సీఐ	0859-232407 లేదా 9440627122
ఒంగోలు జీఆర్‌పీ సీఐ	9440904870
కొత్తపట్నం ఎస్సై	9440627123
ఒంగోలు ట్రాఫిక్ సీఐ	9440627135
ఒంగోలు సీసీఎస్ డీఎస్పీ	9440627134
మహిళా పీఎస్ డీఎస్పీ	9440627169
ఒంగోలు రూరల్ సీఐ	9440627124
అవినీతి నిరోధకశాఖ డీఎస్పీ	1503, 9440446189
మెరైన్ సీఐ	8978574818

కంటి వైద్యశాలలు

అరవింద కంటివైద్యశాల	08592-228953
మోడరన్ కంటి వైద్యశాల	08592-220522
చీమకుర్తి కంటి వైద్యశాల	08592-232221
శ్రీమన్నారాయణ కంటి వైద్యశాల	08592-232021
సీ ఐ హాస్పిటల్	9703459347
శ్రీ రమణ కంటి వైద్యశాల	08592-232441
సిద్దార్థ కంటి వైద్యశాల	9848515535
యామిని ఐ కేర్	08592-282848
ఎల్‌వీ ప్రసాద్ ఐ వైద్యశాల(బీ.పేట)	9502659299

బ్లడ్‌బ్యాంకులు

రెడ్‌క్రాస్-	9848969111
బిలీఫ్ బ్లడ్‌బ్యాంక్-	08592-222345
లైఫ్‌లైన్ బ్లడ్‌బ్యాంక్-	9247023117

క్రీడా షెడ్యూలు తప్పక పాటించాలి

ఒంగోలు: జిల్లాలోని అందరు ఉప విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈనెల 2 నుంచి 11వ తేదీ వరకు జరిగిన, జరిగే పోటీలకు సంబంధించిన ఫొటోలను తప్పక పంపాలని డీఈఓ వీఎస్ సుబ్బారావు బుధవారం ఒక ప్రకటనలో ఆదేశించారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలను గ్రామాల్లో, మండల కేంద్రాల్లో నిర్వహించాలన్నారు. మండల కేంద్రాల్లోని పాఠశాలలు అన్నీ కలిపి టీమ్‌లుగా ఒకచోట పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ విజేతల వివరాలను డీఈఓ కార్యాలయానికి పంపాలని ఆదేశించారు. 7వ తేదీ 5 కె రన్ తప్పక నిర్వహించాలని, వాటితోపాటు ప్రతిరోజు స్కిప్పింగ్, కోతి కొమ్మచ్చి, కర్రా-బిళ్ల, బొంగరాలు, చెస్, క్యారమ్స్ తదితర ఆటల పోటీలు నిర్వహించాలన్నారు. ఈ పోటీకి సంబంధించి ఫొటోలతోపాటు డాక్యుమెంటేషన్‌ను అందించాలన్నారు. 4న ఖోఖో, 5న అథ్లెటిక్స్, 6న కబడ్డీ, 7న 5కె రన్, 8న ఖోఖో, 9న వాలీబాల్, 10న అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించాలని సూచించారు.

నేడు వైఎస్సార్ సీపీ సమన్వయకర్తల సమావేశం

ఒంగోలు: వైఎస్సార్ సీపీ సమన్వయకర్తల సమావేశం గురువారం సాయంత్రం 3 గంటలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించనున్నారు. కార్యక్రమాన్ని పార్టీ జిల్లా పరి శీలకులు సజ్జల రామకృష్ణారెడ్డి నిర్వహిస్తారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలు ఈ సమావేశానికి హాజరవుతారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం చేసేందుకు అవసరమైన సూచనలు, సలహాలు అందించనున్నారు.

బుల్లితెర

W

సాక్షి TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	గుడ్ మార్నింగ్
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30	న్యూస్ ఫీచర్
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00	మనసులో మాట
ఉ.11.30	పొలిటికల్ కారిడార్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజీన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్‌ప్లే
రా.11.30	న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 లక్కీ ఛాన్స్
ఉ.09.30 కూలీ
మ.12.00 శ్రీ షిర్డి సాయిబాబా మహత్యం
సా.06.00 బద్ర
రా.09.00 గగనం



మూవీస్ నౌ
ఉ.06.00 షాంఘై నూన్
ఉ.11.25 ఎంటర్ ద డ్రాగన్
మ.03.05 ఆక్టోపస్సీ
రా.07.15 జార్జ్ ఆఫ్ ద జంగిల్
రా.10.50 క్యాసినో రాయల్



హెచ్‌బీవో
ఉ.07.56 ద కరాటే కిడ్-2
మ.12.03 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.27 పుస్ ఇన్ బూట్స్
సా.05.53 ద డిక్టేటర్
రా.09.00 కుంగ్‌ఫు పాండా 2



స్టార్ మూవీస్
ఉ.06.55 ఏలియన్ వర్సెస్ ప్రిడేటర్
ఉ.11.15 కుంగ్‌ఫు హ్యాసిల్
మ.01.11 ఐస్ ఏజ్
సా.04.32 జుమాంజీ
రా.09.00 స్పీడ్



మా మూవీస్
ఉ.07.00 గోకులంలో సీత
మ.12.00 హ్యాపి
మ.03.00 శ్రీ
సా.06.00 అందరివాడు
రా.09.00 హలోబ్రదర్



జీ సినిమా
మ.12.23 రామయ్యా వస్తావయ్యా
మ.03.20 లింగా
సా.06.09 దేరింగ్‌బాజ్ 3
రా.09.00 శూర్‌వీర్
రా.11.49 షేర్ ఏ జిగర్

ప్రకాశం వాతావరణం

గరిష్టం : 31.9° కనిష్టం : 22.2°



నేడు : స్వల్పంగా చలిగాలులు వీయవచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. ఉదయం ఆహ్లాదకరంగా ఉంటుంది. గరిష్టం 32 డిగ్రీలు, కనిష్టం 22 డిగ్రీలు.




రేపు : స్వల్పంగా చలిగాలులు వీయవచ్చు. ఉదయం సౌకర్యవంతంగా ఉంటుంది. ఆకాశం మేఘావృతమై ఉంటుంది. గరిష్టం 32 డిగ్రీలు, కనిష్టం 22 డిగ్రీలు.



శనివారం : స్వల్పంగా చలిగాలులు వీయవచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. గరిష్టం 31 డిగ్రీలు, కనిష్టం 21 డిగ్రీలు.

తిరుమల సమాచారం



తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ చాలా తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే పరిస్థితి లేకుండా డైరెక్ట్‌గా పంపించేస్తున్నారు.
సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	10 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు	–	25 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు	–	55 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు	–	10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్ర దీపాలంకరణ	–	240 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం	–	150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : ఒంగోలు - శ్రీనివాసరావు : 9705347541 ; ఒంగోలు టౌన్ - కిషోర్ : 9705347546 ; ఒంగోలు క్రైం - మాల్యాద్రి : 9951760678 ; ఒంగోలు సెంట్రల్ - సువర్ణరాజు : 9063790999 ; ఒంగోలు టూటౌన్ - ఏడుకొండలు : 9618874024 ; ఒంగోలు అర్బన్ - రామకృష్ణ : 8520084565 ; ఒంగోలు కల్చరల్ - ఎంవీఎస్ శాస్త్రి : 9948409528; ఒంగోలు రూరల్ - కరుణాకర్ : 9959590335 ; కొత్తపట్నం - వెంకట్రావు : 9963873908



సమస్యల పరిష్కారానికే సభలు

ఒంగోలు అర్బన్:

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు అన్నారు. నగరపాలక పరిధిలో జరుగుతున్న జన్మభూమి సభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమిలో సమస్యల పరిష్కారంలో ఏదైనా సమస్యలుంటే అటు ప్రజలు, ఇటు అధికారులు తనదృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేకాధికారి చల్లా విజయ్‌మోహన్, నగరపాలక కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, మున్సిపల్ ఇంజనీర్ డి. సుందరరామిరెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ బ్రహ్మయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు. 2వ రోజు జన్మభూమి గోపాలనగరం, కమ్మపాలెం ఎన్టీర్ విగ్రహం సెంటర్, తూర్పు కమ్మపాలెం, రాజీవ్‌గృహకల్ప, కొప్పోలు ప్రాంతాల్లో జరిగింది.

కొత్తపట్నం: జన్మభూమి–మా ఊరు గ్రామసభల్లో సమస్యలను పరిష్కరించుకోవాలని మత్స్యశాఖ ఏడీ, స్పెషలాఫీసర్ చంద్రశేఖర్ అన్నారు. మండల పరిధిలోని ఆలూరు, గాదెపాలెం గ్రామంలో జన్మభూమి–మా ఊరు గ్రామసభలు సర్పంచ్‌లో దొడ్ల స్వాతి, ఈతముక్కల ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి–మా ఊరు గ్రామసభలు సద్వినియోగం చేసుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. డ్వాక్రా గ్రూపు సభ్యులకు చేపలు పెంచుకునేందుకు ముందుకు వస్తే ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ శాఖల అధికారులు పథకాల గురించి వివరించారు. అనంతరం 22 మంది స్కాలర్ షిప్పులు, ముగ్గరికి చంద్రన్న బీమా, నలుగురికి రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈ నాగేశ్వరరావు, పీఆర్ జేఈ శివరామకృష్ణ, ఆర్‌డబ్ల్యూస్ ఏఈ కాలేష, పశువైద్యాధికారులు విజయకుమార్, కిషోర్‌కుమార్, హౌసింగ్ ఏఈ సూర్యభగవాన్, వ్యవసాయాధికారి ఎస్ సుచరిత, హాస్టల్ వార్డెన్లు రామిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, ఏపీఎం ఎల్ కోటేశ్వరరావు, ఏపీఓ దాస్, ప్రాథమిక ఆరోగ్య శాఖ డాక్టర్ పద్మజ, ఆయుష్ శాఖ డాక్టర్ ప్రసన్న, హార్టికల్చర్ ఎంపీఈఓ అనిల్, ఈఓఆర్డీ పి.అజిత, ప్రాథమిక ఆరోగ్య శాఖ డాక్టర్ భానుమతి, విద్యుత్ ఏఈ సురేష్ పాల్గొన్నారు.



జన్మభూమి సభలో మాట్లాడుతన్న ఎమ్మెల్యే దామచర్ల



గ్రామసభలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి చంద్రశేఖర్

15,633 మందికి కొత్త రేషన్‌కార్డులు

ఒంగోలు టౌన్:

జిల్లాలో జరుగుతున్న ఐదో విడత జన్మభూమి – మాఊరు కార్యక్రమంలో కొత్తగా 15633 మందికి రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ వి. వినయ్‌చంద్ ఒక ప్రకటనలో వెల్లడించారు. కార్డులోని సభ్యులను వేరుచేసే వేరొక కార్డు పొందాలనుకునేవారు సమీపంలోని మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు ఎలాంటి కార్డులేని అర్హులైనవారు సంబంధించిన నోడల్ అధికారిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. జనవరి నుంచి పాత రేషన్‌కార్డులు కలిగిన వారికి అరకిలో పంచదార పదిరూపాయలకు పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఈనెల 15వ తేదీలోపు సంక్రాంతి కానుకలు పొందవచ్చన్నారు. రేషన్‌కార్డులు లేని చెంచు, యానాది, ట్రాన్స్ జండర్ కుటుంబాలను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో శ్రమదానం

ఒంగోలు టౌన్:

కనిగిరిలో ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు జరగనున్న సీపీఎం జిల్లా మహాసభలను పురస్కరించుకుని నగరశాఖ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం స్థానిక రంగారాయుచు చెరువు కట్టవద్ద శ్రమదానం చేశారు. కట్ట కింద ఉన్న చెత్త, పిచ్చి మొక్కలను పీకివేసి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం నగర కార్యదర్శి జి. రమేష్ మాట్లాడుతూ తమ పార్టీ ఆధ్వర్యంలో గతంలో అనేకమార్లు శ్రమదానం, రక్తదానం చేసిందన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా నగరంలో దోమలు, చెత్త లేకుండా చేసేందుకు నగరపాలక సంస్థ అధికారులు కృషి చేయాలన్నారు. పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచి పారిశుధ్యం మెరుగుపరచాలన్నారు. కనిగిరిలో జరగనున్న జిల్లా మహాసభల్లో ప్రధాన సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తామన్నారు. సీపీఎం నగర నాయకులు దామా శ్రీనివాసులు, మార్లెళ్ల సుబ్బారావు, తంబి శ్రీనివాసులు, కంకణాల రమాదేవి, అత్తంటి శ్రీనివాసులు, ఎస్‌డీ హుస్సేన్, శ్రీరాం శ్రీనివాసరావు, కేఎఫ్ బాబు, సీహెచ్ రమాదేవి పాల్గొన్నారు.

కష్టపడి చదివి ఉన్నతస్థానానికి చేరుకోండి

ఈతముక్కల (కొత్తపట్నం): విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థానాలకు చేరుకోవాలని దాత పొందూరి వెంకారెడ్డి అన్నారు. మండలంలోని ఈతముక్కల హైస్కూలులో పదో తరగతి విద్యార్థులకు వెంకారెడ్డి క్రీడా దుస్తులు, టెస్టు పేపర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకారెడ్డిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రసాద్, ఓగిరాల అంకబాబు, స్కూల్ చైర్మన్ కోడూరి హరికృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పేపర్లు అందజేస్తున్న వెంకారెడ్డి

విలువిద్యతో ఏకాగ్రత సాధ్యం

- రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలను అభినందించిన తహశీల్దార్ చిరంజీవి

ఒంగోలు అర్బన్:

విలువిద్య నేర్చుకునే వారు అపారమైన ఏకాగ్రత సాధించవచ్చని తహశీల్దార్ చిరంజీవి అన్నారు. స్థానిక గాంధీపార్కులో రాయల్ స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. అకాడమీ తరుపున విలువిద్య(ఆర్చరీ)లో శిక్షణ పొంది ఇటీవల కడపలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో మొదటి, మూడవ స్థానాలు పొందిన కేదార్‌రెడ్డి, విష్ణున్‌షలను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ విజేతలిద్దరూ రాష్ట్రస్థాయిలో గెలుపొంది జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించడం గర్వకారణమన్నారు. విలువిద్యను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. కోచ్ హరీష్ మాట్లాడుతూ ఈనెల 16న మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయి విలువిద్య పోటీల్లో రాష్ట్రస్థాయిలో విజేతలైన ఆటగాళ్లు పాల్గొంటారన్నారు. అందరికి అందుబాటులో విలువిద్య నేర్పేందుకు అకాడమీ ఏర్పాటు చేశానన్నారు. కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ కుర్రాప్రసాద్, వీఆర్‌ఓ జయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



విజేతలను అభినందిస్తున్న తహశీల్దార్ చిరంజీవి

నేడు ఉచిత అవగాహన తరగతులు

ఒంగోలు: ఏపీ టెట్ నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో ఉద్యోగార్థులకు టెట్ నూతన సిలబస్, ఆన్‌లైన్ పరీక్షా విధానంపై అవగాహన కల్పించేందుకు గురువారం కాపు కల్యాణ మండపంలో అవగాహన తరగతులు నిర్వహించనున్నట్లు విశ్వాస్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ జి.వాసు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ప్రముఖ విద్యావేత్తలు హాజరవుతున్న దృష్ట్యా అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విజ్ఞాన్ గ్లోబల్‌జెన్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

ఒంగోలు: స్థానిక విజ్ఞాన్ గ్లోబల్ జెన్ పాఠశాల విద్యార్థులకు ప్రతిభాపురస్కారాల వేడుక బుధవారం ఘనంగా నిర్వహించారు. వివిధ అంశాలలో నైపుణ్యాలను ప్రదర్శించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు పురస్కారాలను పంపిణీచేశారు. బాలోత్సవ్ 2017–18 రాష్ట్రస్థాయి తెలుగు పద్య పఠన పోటీలో ప్రథమ స్థానం పొందిన ఎస్.భానుతేజకు ప్రశంసాపత్రం, మెమెంటో అందించారు. రామనుజన్ గణిత దినోత్సవం క్విజ్, ప్రాజెక్టుకు సంబంధించి మోడల్స్ ప్రదర్శించిన విజేతలు అగ్ని, పృథ్వీ లతోపాటు జూనియర్,. సీనియర్లకు విడివిడిగా బహుమతులు అందించారు. ఇస్కాన్ లిటిల్ శ్రీకృష్ణ చిత్రలేఖనం, దక్షిణ భారత హిందీ పరీక్షల్లో ఉత్తీర్ణులైనవారికి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. విజ్ఞానం, కళలు, క్రీడలు , సాంస్కృతిక రంగాల్లో రాణించిన విద్యార్థులను కూడా వేదికపైకి ఆహ్వానించి అభినందించారు.

ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పోటీలు

ఒంగోలు వన్‌టౌన్: అఖిల భారత యువజన సమాఖ్య 67వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 11 నుంచి 14 వరకు రాష్ట్రస్థాయి చెడుగుడు పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి రూ.10 వేలు, రెండవ బహుమతి రూ.8 వేలు, మూడవ బహుమతి రూ.6 వేలు, నాల్గవ బహుమతి రూ.4 వేలు చెల్లిస్తామన్నారు. పోటీల్లో పాల్గొనే ట్లు రూ.150 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు ఆర్గనైజర్ పీవీ సురేష్ 8328150782 నంబర్‌ను సంప్రదిచాలన్నారు. అదే విధంగా 11, 12, 13 తేదీల్లో ఒంగోలు మండల స్థాయిలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు జరుగుతాయి. పోటీల్లో మొదటి బహుమతి రూ.2116 రెండవ బహుమతి రూ.1016 అందజేస్తారన్నారు. పోటీల్లో పాల్గొనే వారు ప్రవేశ రుసుం రూ.100 చెల్లించి జట్టు పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. అదే విధంగా మండలస్థాయిలో వ్యాసరచన, క్విజ్, డ్యాన్స్ పోటీలు, నిర్వహిస్తామని, పోటీల్లో పాల్గొనే వారు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

చదువు తీసి వేదికపై పెట్టు!



- జన్మభూమి-మాఊరు సభల్లో ప్రచారాస్త్రాలుగా ఇంటర్ విద్యార్థులు
- ఇప్పటికి 70 శాతం మాత్రమే సిలబస్ పూర్తి
- జన్మభూమి సభల తర్వాత సంక్రాంతి సెలవులు
- ఫిబ్రవరి ఆఖరులోనే ఫైనల్ పరీక్షలు
- ఎప్పుడు చదువుకోవాలో తెలియక విద్యార్థుల ఆందోళన

కంచే చేనుమేస్తే? కాపేమి చేయగలడు? రాజే శత్రువుగా మారితే ప్రజలేమి చేయగలరు? ఇంటర్మీడియెట్ బోర్డు కమిషనరేట్ నుంచే విద్యార్థులు రోడ్లు వెంట తిరగాలని ఆదేశాలు వస్తే వారేం చేయగలరు? కార్యక్రమం ఏదైనా.. సందర్భం ఏదైనా నేటి టీడీపీ ప్రభుత్వం మాత్రం తన పంథా మార్చుకోవడంలేదు. ప్రచారాన్ని డాక్యుమెంటరీలా మార్చేందుకు జన్మభూమి-మాఊరు సభల సాక్షిగా విద్యార్థులను రోడ్ల వెంట తిప్పుతూ పథకాలపై ప్రచారం చేయిస్తున్నారు. త్వరలో పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఈ తంతు చూస్తున్న అధ్యాపకులు కూడా ఆందోళన చెందుతున్నారు.

కందుకూరు అర్బన్: ప్రభుత్వ కళాశాలల్లో ఉండేది నిరుపేద విద్యార్థులే. ఇలాంటి వారికి నాణ్యమైన విద్యను అందించి ఉన్నత శిఖరాలను చేరుకోవాడానికి బాటలు వేయాల్సిన ప్రభుత్వం తమ రాజకీయ అవసరాల కోసం విద్యార్థలను పావులుగా వాడుకుంటోంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జన్మభూమి- మా ఊరు సభలు కందుకూరు మున్సిపాలిటీలో మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. అయితే స్థానిక టీఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఇంటర్మీడియెట్ విద్యార్థులను ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేయటం కోసం రోడ్ల వెంట తిప్పడం చర్చనీయాంశంగా మారింది. మండుటెండలో విద్యార్థుల అవస్థలు చూస్తున్న వారు ప్రభుత్వంపై మండిపడుతున్నారు. ఒకప్పుడు ఈ కళాశాలలో సీటు కోసం తీవ్ర పోటీ ఉండేది. కాలక్రమంలో కార్పొరేట్ కళాశాలల ధాటికి సంఖ్య తగ్గిపోవడంతో అధ్యాపకులే ఇళ్ల వెంట తిరిగి కళాశాలను నిలబెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రస్తుతం ఇక్కడ సుమారు 440 మంది విద్యార్థులున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు ఇంటర్ సిలబస్ 70 శాతం మాత్రమే పూర్తి అయింది. ఫిబ్రవరి 28 నుంచి సంవత్సరాది పరీక్షలు ప్రారంభం కానున్నాయి. కానీ ప్రభుత్వం మాత్రం విలువైన సమయాన్ని వృథా చేస్తోంది. మున్సిపాలిటీలో 2 నుంచి 11వ తేదీ వరకు జన్మభూమి సభలు, అనంతరం 10 రోజులు సంక్రాంతి సెలవులు రావడంతో సిలబస్ ఎప్పుడు పూర్తి అవుతుందో తెలియక.. తాము ఎప్పుడు చదువుకోవాలో తెలియక విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై కళాశాల సిబ్బందిని వివరణ కోరగా ఇంటర్మీడియెట్ బోర్డు కమిషనర్ నుంచి ఆదేశాలు వచ్చాయని, ఆ మేరకు విద్యార్థులను జన్మభూమి ప్రచారానికి తిప్పుతున్నట్లు తెలిపారు.

జన్మ భూమి సభలో..

కందుకూరు అర్బన్: స్థానిక మున్సిపాలిటీలోని బృందావనం ప్రాంతంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి సభను ప్రారంభించారు. సీఎం ప్రతిజ్ఞ చదివే సమయానికి జనం లేక ఖాళీ కుర్చీలు దర్శమిచాయి. దీంతో జన్మభూమి ప్రచారానికి వినియోగించుకుంటున్న స్థానిక టీఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థులను ఖాళీ కుర్చీల్లో కుర్చోబెట్టి కార్యక్రమాన్ని మమ అనిపించారు.



బృందావనం సభలో కూర్చున్న ఇంటర్మీడియెట్ విద్యార్థులు



కందుకూరు జన్మభూమి సభలో ఖాళీ కుర్చీలు



ప్రచారం చేస్తున్న ఇంటర్మీడియెట్ విద్యార్థులు

జిల్లాలో యూనివర్సిటీ ఎక్కడ?

- ఎస్ఎఫ్ఐ జిల్లా 40వ మహాసభల్లో వక్తల ఆందోళన
- విద్యాసంస్థలను ఏర్పాటులో ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు విమర్శ

చీరాల అర్బన్: విద్యార్థి, ప్రజా సంఘాల ఉద్యమాలను ప్రభుత్వం అణిచివేస్తూ నిరంకుశ ధోరణిని అవలంబిస్తోందని మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ధ్వజమెత్తారు. స్థానిక ఎస్.జె రంగనాయకులు, బాపనమ్మ కల్యాణమండపంలో ఎస్ఎఫ్ఐ జిల్లా 40వ మహాసభలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఎస్ఎఫ్ఐ జెండాను రాష్ట్ర, జిల్లా నాయకులు ఆవిష్కరంచి పట్టణంలో ర్యాలీ చేపట్టారు. అనంతరం స్థానిక ప్రగడ కోటయ్య విగ్రహం వద్ద ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సి.హెచ్.వినోద్‌కుమార్ అధ్యక్షత జరిగిన సభలో కె.ఎస్.లక్ష్మణరావు ప్రసంగించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించుకోవాలంటే ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి అనివార్యమైందన్నారు. ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను సక్రమంగా నిర్వహించకపోవడంతో విద్యారంగం నిర్వీర్యమవుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. విభజన చట్టంలో జిల్లాలో పరిశ్రమలు, విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తామని చేస్తామన్న హామీ అటకెక్కిందన్నారు. కడపకు ఉక్కు, నెల్లూరుకు ఓడరేవు, ప్రకాశంకు పరిశ్రమలు అంటూ మోసగించారని చెప్పారు. నిరుద్యోగుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోందని, బీటెక్ చేసిన వారు కూడా కానిస్టేబుల్ ఉద్యోగాలకు వస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 1.42 లక్షల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారం చేపట్టి మూడున్న సంవత్సరాలు దాటిందని, మరో సంవత్సరంలో ఎన్నికలు రాబోతున్నా రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడా కనిపించడంలేదన్నారు. ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి జి.కొండారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో యూనివర్శిటీ ఏర్పాటుకు అన్ని రకాల వసతులు ఉన్నా ఏర్పాటు చేయలేదన్నారు. దీంతో విద్యార్థులు గుంటూరు, విశాఖపట్నం, తిరుపతి వంటి ప్రాంతాలకు వెళ్లిపోతున్నారన్నారు. ఒంగోలు మెడికల్ కాలేజీలో పీజీ ఏర్పాటు చేసినా ఎంసీఏ అనుమతులు రాకపోవడంతో ఎంబీబీఎస్ పూర్తి చేసిన వారు సంవత్సర కాలం వృథాగా గడపాల్సి వచ్చిందన్నారు. రిమ్స్‌లోని విద్యార్థినుల హాస్టళ్లలో సమస్యలు అధికంగా ఉన్నాయన్నారు. జిల్లాలో ఒక్క ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీ కూడా లేదన్నారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థుల సమస్యలపై అనునిత్యం పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కె.రమేష్, జిల్లా కార్యదర్శి సి.హెచ్.సుధాకర్, విద్యా వికాస వేదిక కన్వీనర్ తిరుపతి, చీరాల ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ఆదిత్య, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

రూ.67 కోట్లతో చీమకుర్తి రక్షిత నీటి పథకం





ప్రతిజ్ఞ చేయిస్తున్న రాష్ట్ర మంత్రి నారాయణ, కలెక్టర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, సీమంతం వేడుకల్లో నేతలు

చీమకుర్తి: స్థానిక నగర పంచాయతీకి రూ.67 కోట్లతో రక్షిత మంచినీటి పథకం మంజూరైందని.. ఫిబ్రవరిలో టెండరు పిలిచి, డిసెంబర్ నాటికి పథకం పూర్తి చేస్తామని రాష్ట్ర మున్సిశాఖ మంత్రి పి.నారాయణ పేర్కొన్నారు. స్థానిక బోర్డు స్కూలులో బుధవారం మున్సిపల్ చైర్మన్ కౌత్రపు రాఘవరావు అధ్యక్షతన జరిగిన 5వ విడత జన్మభూమి–మా ఊరు గ్రామ సభలో మాట్లాడారు. రాష్ట్రంలోని 110 మున్సిపాలిటీల నుంచి రక్షత మంచినీటి పథకాల కోసం రూ. 3,700 కోట్లతో డి.పి.ఆర్.లు వచ్చాయన్నారు. చీమకుర్తి మున్సిపల్ బిల్డింగ్ నిమిత్తం పెండింగ్‌లో ఉన్న స్థలాన్ని పరిశీలించి శనివారంలోపు అప్పగించాలని కలెక్టరును ఆదేశించారు. స్థానిక ఎస్సీ కాలనీలోని శ్మశానవాటిక కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు డ్రైనేజీ వ్యవస్థ కోసం రూ. 11 వేల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు 6.81 లక్షల గృహాలు మంజూరయ్యాయని.. వాటిని హైటెక్నాలజీ (సీల్ వాల్ టెక్నాలజీ)తో పూర్తి చేస్తామన్నారు.

రామతీర్థం సామర్థ్యాన్ని పెంచండి

ఎమ్మెల్సీ కరణం బలరాం కృష్ణమూర్తి మాట్లాడుతూ రామతీర్థ జలాశయ నీటి సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. ఇక్కడి జలాలు కనిగిరి, సి.యస్.పురం, కందుకూరు, తాళ్లురు, ఒంగోలు తదితర ప్రాంతాలకు వెళుతున్నాయని చెప్పారు. కలెక్టర్ వి.వినయ్‌చంద్ మాట్లాడుతూ గ్రామ సభకు వచ్చిన అర్జీలు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేస్తున్నట్లు చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంకేమ పథకాలు అందించాల్సిన బాధ్యత అధికారులు, జన్మభూమి కమిటీలపై ఉందన్నారు. రెవెన్యూ శాఖలో ఆన్‌లైన్ సేవలు కంప్యూటర్ ఆపరేటర్లు చేతుల్లోకి వెళ్లాయని ఇది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. దీనివల్ల సన్న,చిన్నకారు రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ఆకట్టుకున్న స్టాల్స్

పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి పి.నారాయణ ప్రారంభించారు. వ్యవసాయశాఖ ఏర్పాటు చేసిన స్టాల్‌లో ట్రాక్టర్లు, యంత్రాలు, పనిముట్లు, జీవ రసాయన ఎరువులు ఉంచారు. ఐ.సి.యస్.యస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. శీమంత వేడుకలు నిర్వహించారు. తొలుత మంత్రి నారాయణ అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో టీడీపీ సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్, ఏఎంసీ చైర్మన్ పమిడి వెంకట్రావు, రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ మన్నం శ్రీధర్ బాబు, గుంటూరు మున్సిపల్ శాఖ రీజినల్ డైరెక్టరు శ్రీనివాసరావు, ఎస్.ఎన్.పాడు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసరు, జిల్లా హౌసింగ్ శాఖ ప్రాజెక్టు డైరెక్టరు యం.శ్రీనివాసరావుతో పాటు పలు శాఖ అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

అప్పులబాధ తాళలేక యువరైతు ఆత్మహత్య

పెద్దదోర్నాల: వ్యవసాయం కోసం చేసిన అప్పులు పేరుకుపోవడంతో పాటు అవి తీర్చే మార్గం కనిపించక యువరైతు పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన మండల పరిధిలోని రాచంద్రకోటలో బుధవారం జరిగింది. మృతుడి తల్లి లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. మృతుడి బంధువుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన వెన్నా కాశిభీమిరెడ్డి (23) ఇంటికి పెద్ద కుమారుడు. తన తండ్రికి తోడుగా రెండెకరాల సొంత పొలంతో పాటు మరో మూడు ఎకరాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేశాడు. గతేడాది పొలం బోరు కూడా వేయించాడు. పొలాల్లో పత్తి, మిరప సాగు చేశాడు. తీవ్ర వర్షాభావ పరిస్థితులతో నాలుగేళ్లుగా బోర్లు



వెన్నా కాశిభీమిరెడ్డి మృతదేహం

పని చేయక రూ.4 లక్షలకుపైగానే అప్పుల య్యాయి. అప్పులు ఎలా తీర్చాలో కాశిభీమిరెడ్డి తరచూ బాధపడేవాడు. ఈ క్రమంలో గ్రామ శివారులోని వ్యవసాయ భూమిలో పురుగుమందు తాగాడు. అనంతరం తాను ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు గ్రామంలోని ఓ వ్యక్తికి ఫోన్ చేయడంతో అతడి సమాచారం మేరకు బంధువులు హుటాహుటిన సంఘటన స్థలికి చేరుకుని అప్పటికే అపస్మారక స్థితిలో ఉన్న కాశిభీమిరెడ్డిని మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి కాశిభీమిరెడ్డి మృతి చెందాడు. చేతికి అంది వచ్చిన కుమారుడు మరణంతో తల్లిదండ్రులు చిన్న వెంకటేశ్వర్లు, తల్లి లక్ష్మీదేవిలు కన్నీటిపర్యంతమయ్యారు. మృతుడి తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రామకోటయ్య తెలిపారు. పూర్తి వివరాలు దర్యాప్తులో తేలాల్సి ఉందని పేర్కొన్నారు.

బ్రేక్ ఇన్‌స్పెక్టర్ పేరుతో మోసం

మార్టూరు: మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌లమంటూ ముగ్గురు ఓ ఆటో యజమానిని మోసగించారు. ఈ ఘటనపై స్థానిక పోలీసుస్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. ఎస్‌ఐ నాగమల్లేశ్వరరావు కథనం ప్రకారం.. యద్దనపూడి మండలం గన్నవరానికి చెందిన దేవరకొండ నాగేశ్వరరావు మార్టూరులో సొంత ఆటో నుంచి పరదాలు కిందకు దించుకుంటున్నాడు. ఆ సమయంలో ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి ఆటోకు సంబంధించిన పత్రాలు ఎక్కడని ప్రశ్నించారు. తాము బ్రేక్ ఇన్‌స్పెక్టర్లమంటూ బెదిరించి వెయ్యి రూపాయలు తీసుకెళ్లారు. తాను మోసపోయినట్లు ఆలస్యంగా తెలుసుకున్న బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి



శివ మృతదేహం

చీరాల అర్బన్: పట్టాలు దాటుతున్న వ్యక్తిని రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఈ సంఘటన బుధవారం స్థానిక రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద బుధవారం జరిగింది. జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం.. స్థానిక జవహర్ నగర్‌కు చెందిన కె.శివ (40) కూలీ పనులకు వెళ్తుంటాడు. అతడు రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద పట్టాలు దాటుతున్న సమయంలో రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న జీఆర్పీ పోలీసులు మృతుడి వివరాల కోసం స్థానికులను విచారించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. శివకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఏరియా వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జీఆర్పీ హెడ్‌కానిస్టేబుల్ అవ్వారు శ్రీనివాసరావు తెలిపారు.

మద్యం తాగొద్దన్నందుకు..

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య



ఉరికి వేలాడుతున్న సన్ను

మార్టూరు: మద్యం తాగొద్దని భార్య అన్నందుకు మనస్తాపం చెంది ఉరేసుకుని యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన మండలంలోని జంగమహేశ్వరపురంలో బుధవారం ఉదయం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన సన్ను (30) జంగమహేశ్వరపురంలోని క్రషర్‌లో పని చేస్తూ కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. ఎప్పుడూ మద్యం తాగి కుటుంబాన్ని నిర్లక్ష్యం చేస్తున్న సన్నును మంగళవారం రాత్రి భార్య మందలించింది. తీవ్ర మనస్తాపం చెందిన సన్ను అర్ధరాత్రి ఇంట్లో సీలింగ్ రాడ్డుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య ఫిర్యాదు మేరకు ఇంకొల్లు సీఐ శేషగిరిరావు, ఎస్‌ఐ నాగమల్లేశ్వరరావులు ఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

చెట్టుపై నుంచి పడి వృద్ధుడి దుర్మరణం



చిన్న పుల్లయ్య మృతదేహం

గిద్దలూరు: చెట్టుపై నుంచి పడి వృద్ధుడు మృతి చెందాడు. ఈ సంఘటన పట్టణంలోని నరవ రోడ్డు ఓ ప్రైవేటు పాఠశాల సమీపంలో బుధవారం జరిగింది. ప్రమాదంలో మండలంలోని త్రిపురాపురం (గుమ్ముళ్లపల్లె) గ్రామానికి చెందిన గజ్జి చిన్న పుల్లయ్య (60) మృతి చెందాడు. అందిన సమాచారం ప్రకారం.. చిన్న పుల్లయ్య తన భార్య వెంకటమ్మతో కలిసి చింతకాయలు కోసేందుకు గిద్దలూరు వచ్చాడు. చెట్టు ఎక్కి చింతకాయలు కోస్తున్న సమయంలో కాలు జారడంతో పైనుంచి కిందపడిపోయాడు. తల, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. సమీపంలోని వారు స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలిస్తుండగా బేస్తవారిపేట మండలం పందిళ్లపల్లె సమీపంలోకి వెళ్లగానే పుల్లయ్య మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

నలుగురు గొర్రెల దొంగల అరెస్టు

– నిందితులది వైఎస్సార్ జిల్లా

సీఎస్‌పురం:

గొర్రెల దొంగతనానికి పాల్పడుతున్న నలుగురిని అరెస్టు చేసినట్లు ఏఎస్‌ఐ జె.శ్రీను తెలిపారు. వైఎస్సార్ జిల్లా పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామానికి చెందిన కోనేటి చిన్నయ్య, సురసుర రమేష్, మైదుకూరు మండలం సోమయాజులపల్లెకు చెందిన ఓబుగాని నాగయ్య, బి.కోడూరు మండలం మూలవారిపల్లికి చెందిన పెనుగుడి నర్సింహులు ఓ బృందంగా ఏర్పడి గొర్రెల దొంగతనానికి పాల్పడుతున్నారు. మండలంలోని బోడావులదిన్నెలో గత నెల 24 అర్ధరాత్రి గొర్రెలు దొంగతనం చేయబోయారు. గమనించిన గొర్రెల కాపరులు కేకలు వేయడంతో పారిపోయారు. గ్రామానికి చెందిన యన్నం వేణు గత నెల 25న పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బోడావులదిన్నెకు చెందిన ఎలికా శ్రీనివాసులు, సీఎస్‌పురానికి చెందిన లాకా కొండలరావులు కూడా తమ గొర్రెలు కనిపించడం లేదంటూ గత నెల 30న పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేసి దొంగలను అరెస్టు చేసి వారి నుంచి 11 గొర్రెలను స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్‌ఐ చెప్పారు. నిందితులను కనిగిరి కోర్టుకు తరలించగా జడ్జి రిమాండ్ విధించినట్లు ఆయన తెలిపారు.

చితికిపోయాం భయ్యా



'భయ్యా.. ఢిల్లీలో చదువుకుంటూ రంజాన్ సెలవులకు ఇంటి కొచ్చా. స్కూటర్‌లో వెళుతూ యాక్సిడెంట్ అయ్యింది. కొన్ని రోజులకు ఇన్‌ఫెక్షన్ అని రెండు కాళ్లపై ఉన్న చర్మం తీసేశారు. బెంగళూరులో ఇప్పటికే ఆస్పత్రులకు రూ.5 లక్షల వరకు ఖర్చు పెట్టేశాం. ఆరోగ్యశ్రీకార్డు చూపిస్తే పనిచేయదని చెప్పినారు. మా అమ్మానాన్న డబ్బులు ఖర్చుపెట్టి చూపించే పరిస్థితి లేదు. ఆదుకోండి..భయ్యా' అంటూ చింతపర్తికి చెందిన ఇర్ఫాన్‌ఖాన్ జననేతకు విన్నవించారు. – చిత్తూరు అర్బన్

డైరీ ఆవిష్కరణ



వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ డైరీని వాయల్పాడు మండలం బీదవాండ్లపల్లెలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా అటువైపు పాదయాత్రగా వెళ్తున్న జగనన్నను టీచర్స్ ఫెడరేషన్ నాయకులు కలిశారు. డైరీ ఆవిష్కరించాలని కోరారు. అనంతరం హెల్త్‌కార్డ్, సీపీఎస్ విధానం వంటి పలు సమస్యలను జననేత దృష్టికి తీసుకొచ్చారు.
– సాక్షి, చిత్తూరు

ఇండ్లు, పింఛన్లు ఇవ్వలేదు సామీ



వాయల్పాడు మండలం యక్కవాండ్లపల్లెకి చెందిన వృద్ధులు పాదయాత్రలో జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. అన్ని అర్హతలున్నా పింఛన్లు, ఇండ్లు ఇవ్వకుండా ప్రభుత్వం తమను వేధిస్తోందని ఫిర్యాదు చేశారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. – సాక్షి, చిత్తూరు

'ఆయుష్షు' పోయండి



'సారూ.. ఆయుష్షు వైద్య విభాగంలో స్వీపర్ కమ్ నర్సింగ్‌గా పనిచేస్తున్నాం. మా సెంటర్‌లో డాక్టర్ చనిపోతే ప్రభుత్వం ఆ పోస్టును భర్తీ చేయలేదు. పైగా డాక్టర్ లేనందున మీకింక పనిలేదని చెబుతా ఉండారు. నెలకు రూ.6,700 వేతనంతో పనిచేస్తా ఉండాం. రెండేళ్లుగా జీతాలు కూడా ఇవ్వలేదు' అంటూ ఎర్రావారిపాళెం ఆయుష్ డిస్పెన్సరీలో పనిచేస్తున్న గిరిబాబు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి విన్నవించారు. పీలేరు నియోజకవర్గం చింతపర్తి వద్ద ప్రజాసంకల్పయాత్రలో జననేతకు వినతిపత్రం అందచేశారు.
– చిత్తూరు అర్బన్

మా బతుకుల్లో వెలుగు లేదన్నా..



పలమనేరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణంతో తమ బతుకుల్లో వెలుగు లేకుండా పోయిందని కలికిరి మండలంలోని పలువురు మైనారిటీలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. మైనారిటీల తరపున న్యామతుల్లా మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు న్యాయం జరిగిందన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ఎన్నో పేద కుటుంబాలకు మేలుజరిగిందన్నారు. పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఓసీ జాబితాలో ఉండి ఆర్థికంగా కష్టాలు పడుతున్న పఠాన్, సయ్యద్, మొఘల్ కులాలను బీసీ–ఈ జాబితాలోకి చేరిస్తే తమ పిల్లలు బాగుపడుతారని విన్నవించారు.

Praja Sankalpa Yaatra



వినతులు వింటూ..



చింతపర్తిలో సమస్య చెబుతున్న అవ్వ..

- జ'గ'నానందం!



అభిమాన నేత కోసం ఎదురు చూస్తున్న చిన్నారులు

- ప్రగతి సారథి నీవే



మహిళా కండక్టర్ల సమస్యలు తెలుసుకుంటూ..

- పోటెత్తిన అభిమానం



పోటేకులవారిపల్లె వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ..

- రాఖీ బంధం



- ఆప్యాయ పలకరింత




చింతపర్తిలో ఆప్యాయంగా పలకరిస్తూ..



అవ్వా బాగున్నావా..



భయ్యా..! ఇవీ మా సమస్యలు



అవ్వా..!

చిత్తూరు జిల్లా కలికిరిలో జరిగిన బహిరంగ సభ వేదికపైకి అ



రైతు బతుకుల్

పాలు వ

నాలుగేళ్ల పాలన
నలిగిపోతున్న రైతన్న
అప్పల కుప్పే తోడన్నా..
పాడి బతుకుకు దిక్కు లేదన్నా..
జిల్లాలో కర్షకుడి దీన స్థితి చూడన్నా..
అంటున్న.. అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తానని..
శ్రమజీవుల ముఖంలో చిరునవ్వు చూస్తానని..
జననేత ఇచ్చిన భరోసా కొండంత ధైర్యాన్నిచ్చింది.

కలికిరి సమీపంలో



చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలో బుధవారం సాగిన ప్ర


మంచిరోజులొస్తాయ్..


చల్లంగుండు బేటా!


అన్నా..! హ్యాపీ న్యూ ఇయర్


జెండాచేతబట్టి గుర్రంపై యువత స్వాగతం

భిమానుల మధ్య నుంచి వెళ్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



ల్లో...

ంగిస్తా!


గండబోయనపల్లె శివారులో పాదయాత్రగా వస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి


మెరిసిన సంతోషం

రాజన్న బిడ్డకు అభివాదం చేస్తున్న స్థానికులు


జాసంకల్ప యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.


ఉరిమిన ఉత్సాహం : చింతపర్తి వద్ద డప్పు కొడుతున్న యువత

సాక్షి క్లాసిఫైడ్స్

Education

FREE TRAINING

■ముస్లిం మైనార్టీ కార్పోరేషన్ ద్వారా ముస్లిం యువతకు కంప్యూటర్ మరియు ఎలక్ట్రిషియన్ నందు15రోజులుఉచితశిక్షణ. శిక్షణలోస్టైఫండ్+ఫ్రీ భోజనముకలదు. ✆ 93989 29211, 99855 18991 [O-617707]

ఉచిత కంప్యూటర్ శిక్షణ

■APగ॥ద్వారా ఉచితంగా కంప్యూటర్ ట్యాలీ స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించి జాబ్ కల్పించబడును. ఉచిత భోజనం, ఉచిత హాస్టల్ వసతి కలదు. K.K.కంప్యూటర్స్, ఒంగోలు. ✆ 94419 03162 [O-617579]

TRAINING

■VR. CADD Solutions. Automotive Domain Training INT & EXT & BIW & EEE. 100% Training, Placement Assistance Location Chennai ✆ 96772 06408, 96000 03593 [O-617574]

Real Estate

■నెల్లూరు రైల్వేస్టేషన్ నుండి కేవలం 6కి.మీ దూరంలో 11 మరియు 16 లక్షలకు మాత్రమే ఇల్లు నిర్మిస్తున్న మా లే అవుట్‌లో కొద్ది ఓపన్ ప్లాట్లు కలవు. సంప్ర : 85003 03535. [N-0900665]

Services

BUSINESS OFFER

■శశిశ్రీక్యాండిల్స్&అగరబత్తులు,కప్పుసాంబ్రాన్ని తయారి నేర్పించబడును. అచ్చులు, ముడిసరుకులు హోల్‌సేల్ ధరకు అమ్మబడును. తయారు చేసినవాటినికొనబడును.9542424959,7097835856 [T-0890834]

■ మైనపు వత్తులు తయారు చేసి అధిక ఆదాయం సంపాదించండి. ముడి సరుకు మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నో చార్జెస్. శ్రీనివాసా కాండిల్స్ & డాల్స్. ఫోన్: 99404 68903 / 73974 93501. [V- 688780]

GOLD FINANCE



■Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

■సాయి గోల్డ్ ఫైనాన్స్-బంగారం బ్యాంకులలో మరియు ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో ఉన్నవి విడిపించి, ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. ✆ 81868 32028, 95536 53719 [O-617578]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 91606 90477 [B-6127]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6126]

■బంగారం బ్యాంకులలో, ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టుపెట్టిన బంగారం విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. ✆ 7993635688 [G-627]

MARRIAGE SERVICES



■L.V.రెడ్డిమ్యారేజ్‌బ్యూరో అన్ని కులముల వారికి 1వ/2వ లేటుమ్యారేజ్ - డైవర్సీస్/ విడోయర్స్, పెన్షనర్స్(స్త్రీ/పు)దేశ,విదేశపెండ్లి సంబంధములు కుదర్చబడును.✆ 81420 11880, 89779 16880 [O-617577]

AYURVEDA

■శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

Wanted

■ ఒంగోలులోని ప్రముఖ లేడీ టైలరింగ్ షాప్ నందు పనిచేయుటకు అనుభవం గల లేడీ టైలర్స్ వెంటనే కావలెను. సంప్ర॥ ✆ 98499 05674, 94405 17968 [O-617582]

■Female మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఒంగోలులోకల్ వారికి ప్రాధాన్యత. ఆసక్తిగలవారు వివరాలకు వెంటనే సంప్రదించండి. ✆ 80197 32407 [O-617705]

■పవన్ ఆటోఫైనాన్స్ నందు జిల్లాలో అన్ని మండలాలకు సేల్స్ / రికవరీ ఎగ్జిక్యూటివ్స్, ఒంగోలు, మార్కాపురం, గిద్దలూరు ఆఫీస్‌లకు లేడీ టెలీకాలర్స్ కావలెను ✆ 90001 02999 [O-617581]

■ఒంగోలు - విజయ్‌కంప్యూటర్ ఎడ్యుకేషన్ నందు M.S ఆఫీసు, Tally + GST, స్పోకేన్ ఇంగ్లీష్ ఫేకల్టీ & ఆఫీస్ స్టాఫ్ (F) కావలెను. ✆ 93989 29211, 99855 18991 [O-617706]

■అన్ని ప్రముఖ బ్యాంకుల మొక్క అన్ని లోన్స్‌కు సంబందించిన ఆథరైజ్డ్ ఏజెన్సీ SRS Capital LLP నందు పనిచేయుటకు M/F సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ టీమ్‌లీడర్స్ కావలెను ✆ 90007 93579 [O-617580]

■షేర్‌లు ఆపరేటింగ్ చేయుటకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్స్ - 2 కావలెను. సంబందిత రంగంలో అనుభవము & ఒంగోలు లోకల్ వారికి ప్రాధాన్యత. సంప్ర॥ ఇస్మాయిల్ గ్రూప్ ✆ 88869 99993 [OA-324]

■పయనీర్ హోండా సర్వీస్ విభాగం కందుకూరు, ఒంగోలు బ్రాంచ్‌లకు వర్క్స్ మేనేజరు, కంప్యూటర్ ఆపరేటర్స్(M),టెలీకాలర్స్,టెక్నిషియన్స్,సర్వీస్ అడ్వయిజర్స్ సూపర్‌వైజర్స్ కావలెను. ✆ 91009 11007 [OA-320]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



■డిల్లీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిఇంట్లో పనిచేయుటకు వంటమనిషి, వ॥ 24 to 40సం॥ మంచి జీతం, ఉచిత నివాసం కలదు. దామా కిరణ్ కుమార్ ✆ 7093152949 [OA-317]

■అర్జంట్‌గా కావలెను. ప్రముఖ సంస్థలో పనిచేయుటకు ITI, డిప్లమో, డిగ్రి, బి.టెక్ (ఆల్) టెలీకాలర్స్, కం॥ ఆపరేటర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ సె॥స్టాఫ్ కావలెను ✆ 80964 28398 [O-617571]

■మా ఇండియన్ గ్రూప్ సంస్థ నందు పర్మినెంట్‌గా జాబ్‌చేయుటకు ఆసక్తిగల వారు కావలెను. A: 28సం॥లోపు, Q: 10th to PG P/F ఫ్రీరూం నోఫీజు, వివరాలకై ✆ 96529 65528 [O-617549]

■గన్నవరం, రేణిగుంట, విశాఖపట్నం, రాజమండ్రి, HYDలో పనిచేయుటకు లోడింగ్ సూ॥వైజర్స్-64, హౌస్‌కీపింగ్ సూ॥వైజర్స్-52, ట్రాలి సూ॥వైజర్స్-48, లోడర్స్ స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age:18-35, Q: 7th- డిగ్రీ రూం+మీల్స్ ఫ్రీ. 95423 73962, 95423 27384 [G-551]

■ ట్రైనింగ్ విత్ ప్లేస్‌మెంట్. మా వద్ద A/cలు, సిసి టివి కెమెరాలు, ల్యాప్‌టాప్‌లు ప్రింటర్స్, రిపేరింగ్‌లో ట్రైనింగ్ ఇచ్చి ప్లేస్‌మెంట్ ఇవ్వబడును. రూం + భోజనం ఫ్రీ. ✆ 9160963361, 0866-6622218. [B-595831]

■ ప్రముఖ సిమెంట్ ఫ్యాక్టరీలో సెక్యూరిటీ గార్డ్స్‌గా పనిచేయుటకు డ్రైవర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను. Qly: 10th Pass ఆపైన. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర: ✆ 9640141999. [B-595840]

■జాబ్ గ్యారెంటి మీ జిల్లాలో నూతనంగా ప్రారంభించిన కం॥లో సూపర్‌వైజర్లు, టిం‌లీడర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్లు కావలెను. జీ॥10,000 పైన OT+బోనస్ 2వేలు రూం+మీల్స్ ఫ్రీ సం॥ 9703417043, 8367642170 [C-699306]

■వెంటనే కావలెను. మీ జిల్లాలో గల HPL కంపెనీ నందు పనిచేయుటకు సూ॥వై, జూ॥అకౌంట్స్, టీం ఇన్‌చార్జ్, టీం లీడర్స్, ITI ఆల్‌ట్రేడర్స్, సెక్యూరిటీ గార్డ్స్, హెల్పర్స్ కావలెను. 10,000/- వేలు ఆపైన రూం+మీల్స్ ఫ్రీ Q: 5th to Any డిగ్రీ.సంప్రః 99488 50862, 99488 50896 [G-628]

■ మీ దండోరా టి.వి.చానల్‌లో పని చేయుటకు జిల్లాల వారీగా రిపోర్టర్స్, కెమెరామెన్, నియోజకవర్గాల వారీగా రిపోర్టర్స్ కావలెను. సంప్రదించండి : 83310 68064, 97019 66097 [N-867084]

■DDU-GKY కార్యక్రమం క్రింద ఉచిత శిక్షణ వసతి మరియు ఉపాధికొరకు గ్రామీణప్రాంత నిరుద్యోగ యువతి / యువకులను చైతన్యపరచి రాజధానిలో ఉన్న గుంటూరు శిక్షణా కేంద్రమునకు చేర్పించుటకు మండల కోఆర్డినేటర్సు కావలెను. 85004 33312, 98661 44099 [G-604429]

■ ఒంగోలులో ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు ఇంటర్ డిగ్రీ చదివిన స్త్రీ/పురుషులకు మంచి అవకాశం. Age 20+ ✆ 96189 27837 [B-2554]

■ ఆంధ్రప్రదేశ్ రాజధానిలో NAAC మరియు NBA అక్రిడియేషన్ కలిగిన ఇంజనీరింగ్ కళాశాలకు పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్స్‌గా పనిచేయుటకు ఆసక్తిగల అభ్యర్థులు కావలెను. ✆ 98852 23836 [B-2555]


■మీ జిల్లాల్లోని ఏరియాల్లో గల కం॥లకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, టీమ్‌లీడర్స్ ITI ఆల్‌ట్రేడర్స్ కావలెను. జీతం : 12,600/- OTతో 18000/-,బోనస్ 2500/- రూం+భో॥ ఫ్రీ. ఫోన్ : 99639 80829, 99513 57729. [V- 306]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286312, 7097286317. [H-695926]

■ Hyderabad లో మా కంపెనీలో జాబ్ చేయుటకు యువకులు కావలెను. ఫిక్స్‌డ్ సాలరీ 12,000/-+ ఇన్సెంటివ్స్ (నో టార్గెట్), Q:10th/ఇంటర్/ డిగ్రీ పాస్/ ఫెయిల్, కన్సల్టెన్సీ కాదు. ఫ్రెషర్స్‌కు 2 నెలలు Training ఇచ్చి ఫిక్స్‌డ్ సాలరీ ఇవ్వబడును. వయస్సు: 18-28Yrs. అమీర్‌పేట్, Hyd. Maathru Bhoomi Housing Pvt. Ltd. ఫోన్: 9849973149. [HA-5500]

■ Newly Started MNC Company Need 20 Marketing Executives Good Earnings with Free Room Age Below 28 (Males) ✆ 90103 68502 [B-0211]

సిరికళ నెక్లెస్ డ్రా విజేతకు బహుమతి అందజేత



శ్యామలకు నెక్లెస్ అందజేస్తున్న శ్రీదేవి

తిరుపతి కల్చరల్: వీవీ మహల్ రోడ్డులోని సిరికళ షాపింగ్ మాల్‌లో బుధవారం రాత్రి నిర్వహించిన నెక్లెస్ లక్కీడిప్ డ్రాలో తిరుపతికి చెందిన జి.హైందవి విజేతగా నిలిచారు. న్యూ ఇయర్, సంక్రాంతి సందర్భంగా తిరుపతి, ఒంగోలు, నెల్లూరుకు సంబంధించిన సిరికళ షాపింగ్ మాల్స్‌లో ఆరు వారాలు ఆరు బంగారు నెక్లెస్‌ల బంపర్ ఆఫర్ ప్రకటించారు. ఇందులో భాగంగా తిరుపతి సిరికళ షాపింగ్ మాల్లో చేపట్టిన మూడో లక్కీడిప్ డ్రాకు ముఖ్య అతిథిగా తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ ఎం.శ్రీదేవి హాజరై విజేతను ఎంపిక చేశారు. తిరుపతికి చెందిన జి.హైందవి విజేతగా నిలిచి బంగారు నెక్లెస్‌ను గెలుచుకున్నారు. మొదటి డ్రాలో విజేతగా నిలిచిన తిరుపతికి చెందిన ఎస్.శ్యామలకు ఆమె బంగారు నెక్లెస్ అందజేశారు. సిరికళ షాపింగ్ మాల్ మేనేజర్లు శేషు, సుబ్బారావు మాట్లాడుతూ ప్రజలకు అధునాతన వస్త్రాలను పండుగ పురస్కరించుకుని సరసమైన ధరకు అందిస్తున్నట్లు తెలిపారు. ఒక చీర ధరకే 3 చీరలు, ఒక్క ప్యాంట్ ధరకే మూడుప్యాంట్లు, ఒక్క షర్ట్ ధరకే మూడు షర్ట్స్, పిల్లలకు కొత్తడిజైన్లతో కూడిన డ్రెస్‌లు ప్రత్యేక ఆఫర్లతో అందిస్తున్నామని తెలిపారు. రూ.500 వస్త్రాల కొనుగోలుపై కూపన్ అందజేసి తద్వారా లక్కీడిప్ చేపట్టి ఎంపికైన విజేతలకు బంగారు నెక్లెస్‌లు బహుమతిగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

9 వాగ్దానాల్లో ఒక్కటీ నెరవేర్చలేదు

–జిల్లాకు సీఎం ఇచ్చిన హామీల అమలుపై సీపీఎం ధ్వజం

ఒంగోలు టౌన్: జిల్లాలో అవినీతి వేగంగా పెరిగిందని సీపీఎం జిల్లా కార్యదర్శి పూనాటి ఆంజనేయులు ధ్వజమెత్తారు. బుధవారం స్థానిక సుందరయ్య భవన్‌లో విలేకర్లతో మాట్లాడుతూ నీరు-చెట్టు పథకం కింద 2016-2017లో జిల్లాలో 151కోట్ల రూపాయల అవినీతి జరిగిందన్నారు. ఉపాధి హామీ కింద పేదలకు అందాల్సిన డబ్బుల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొందని చెప్పారు. ఇసుక విధానం అవినీతిని పెంచిందన్నారు. కాపు, బ్రాహ్మణ, బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లలో అర్హులకు యూనిట్లు అందించకుండా అధికారపార్టీ అనుయాయులకు కట్టబెట్టారన్నారు. పాల డెయిరీ, పీడీసీసీ బ్యాంకు, డీసీసీబీలో తీవ్రమైన అవినీతి జరిగిందన్నారు. కలెక్టర్ అధ్యక్షతన త్రిసభ్య కమిటీని వేసి తప్పు చేసిన వారిని శిక్షించాలని కోరినట్లు చెప్పారు.

వాటా నీటిపై నోరు మెదపరు

జిల్లాకు నాగార్జునసాగర్ నుం,చి రావాల్సిన వాటా నీటి విషయంలో జిల్లాకు చెందిన మంత్రి, అధికారపార్టీ శాసనసభ్యులు, ఆ పార్టీ అధ్యక్షుడు నోరు మెదపకపోవడంపట్ల పూనాటి తీవ్రంగా ఆక్షేపించారు. సాగర్ నుంచి జిల్లాకు 75టీఎంసీల నీరు రావాల్సి ఉండగా, మూడేళ్ల కాలంలో ఒక సంవత్సరం 5.6 టీఎంసీలు, రెండో సంవత్సరం 18టీఎంసీలు, మూడో సంవత్సరం 20టీఎంసీల నీటిని విడుదల చేసిందన్నారు. జిల్లాకు సంబంధించి సీఎం ఇచ్చిన తొమ్మిది వాగ్దానాల్లో ఏ ఒక్కదానిని నెరవేర్చలేదన్నారు. జాలా అంజయ్య, జీవీ కొండారెడ్డి, ఎస్‌కే మాబు పాల్గొన్నారు.

బాటసారి..



సాక్షి ప్రతినిధి, ఒంగోలు: మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు బాలినేని శ్రీనివాసరెడ్డి బుధవారం ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. ఉదయం ఒంగోలు నుంచి అనుచరులతో కలిసి వెళ్లిన బాలినేని చిత్తూరు జిల్లాలోని పీలేరు నియోజకవర్గంలో జరుగుతున్న పాదయాత్రలో పాల్గొన్నారు. జిల్లాలో ఫిబ్రవరిలో జరగనున్న పాదయాత్ర, పార్టీ పరిస్థితి, ఎమ్మెల్యేలు, సమన్వయకర్తల పనితీరుపై చర్చించినట్లు సమాచారం.

పెట్టుబడి తక్కువ..లాభమెక్కువ

- మార్కెట్లో గులాబీకి నిత్యం డిమాండ్
- ఉద్యాన శాఖ ఏడీ-1 యం.హరిప్రసాద్

ఒంగోలు టూటౌన్:

పూలలో రాణిగా పిలిచే గులాబీలంటే అందరికీ మక్కువే. చిన్నారుల నుంచి పెద్దల వరకు గులాబీపూలు ఇష్టపడని వారుండరు. ఇంటి పెరట్లోనే కాకుండా పొలాల్లో గులాబీ తోటలు పెంచుకునే అవకాశాలు విస్తృతంగా ఉన్నాయి. గులాబీల నుంచి మంచి సుగంధ ద్రవ్యాలు తీస్తారు. గులాబీ రేకుల నుంచి గులకంద్ తయారు చేస్తారు. గులాబీలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ పెరగటంతో దాని సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. గులాబీ పూల సాగుపై ఉద్యాన శాఖ ఏడీ-యం.హరిప్రసాద్ అందిస్తున్న సూచనలు..సలహాలు ..

గులాబీల్లో రకాలు:

హైబ్రీడ్ టీస్, ఫ్లోరిబండాస్, మీనియేచర్, పాలియాంతాస్, తీగ గులాబీలు అనే రకాలున్నాయి. జాతిని బట్టి అన్ని రంగుల్లో పూలు పూస్తాయి.

నేలలు:

తేలికపాటి నేలలు అనుకూలం. నీరు ఇంకని నల్ల నేలలు అనుకూలం కావు. సూర్యరశ్మి అధికంగా ఉన్న ప్రాంతాలు అనుకూలం. మొక్కలపై నీడ పడని ప్రదేశాలను ఎంచుకోవాలి. ఎక్కువ శాతం నీడ తగిలిన ప్రదేశాల్లో మొక్కలను పెంచితే తెగుళ్ల అధికమై దిగుబడి తగ్గిపోతుంది.

నాటే విధానం:

వివిధ గులాబీ మొక్కల కాండాలను సేకరించి 10-15 సె.మీ ఎత్తు వరకు భూమిలో నాటుకోవాలి. నేల స్వభావాన్ని బట్టి ఒక్కో మొక్కను 75-120 సె.మీ. ఎడంగా నాటుకోవాలి. ఎకరానికి 6 వేల నుంచి 7 వేల మొక్కలు అవసరమవుతాయి.

నీటి యాజమాన్యం:

మొక్కలు నాటినప్పటి నుంచి లేలేత చిగుళ్ల వచ్చే వరకు తేలిక పాటి నీటి తడులను ఇవ్వాలి. తర్వాత 10 రోజుల వ్యవధిలో నీటి తడులు ఇవ్వాలి. డ్రిప్ పద్ధతి అనుసరిస్తే నీటిని వంద శాతం ఆదా చేయవచ్చు.

కత్తిరింపులు:

మంచి దిగుబడి సాధించాలంటే గులాబీ మొక్కల్లో కత్తిరింపులు తప్పనిసరిగా చేయాలి. ఇవి కొత్త చిగుళ్లలోనే అధిక పూలు పూస్తాయి. వర్షాకాలం అనంతరం అక్టోబర్, నవంబర్ నెలల్లో కత్తిరింపులు చేస్తే అధిక పూల దిగుబడి సాధించవచ్చు.

ఎరువులు:

మొక్కల కొమ్మలను కత్తిరించిన అనంతరం ప్రతి మొక్కకు 8 కిలోల పశువుల ఎరువు, 5 కిలోల వేరుశనగ పిండి, వేపపిండి మిశ్రమాన్ని వేయాలి. అనంతరం 15 నుంచి 20 రోజుల్లో యూరియా, భాస్వరం, పొటాష్ ఎరువులను నిష్పత్తి ప్రకారం ఒక్కొక్క చెట్టుకు 100 గ్రాముల చొప్పున రెండు, మూడు దఫాలుగా వేయాలి. మాంగనీస్ సల్ఫేట్ 15 గ్రాములు, మెగ్నీషియం సల్ఫేట్ 20 గ్రాములు చీలేటెడ్ ఇనుము 10 గ్రాములు, బోరాక్స్ 5 గ్రాములు మిశ్రమాన్ని 2 గ్రాములను లీటరు నీటిని కలిపి పిచికారి చేయాలి.



పూల దిగుబడి:

గులాబీ మొక్కలు నాటిన కొద్ది రోజుల నుంచి సుమారు 7 నుంచి 8 సంవత్సరాల వరకు పూల దిగుబడినిస్తాయి. మూడేళ్ల కలిగిన ఒక మొక్క సుమారు 300 గులాబీలను ఇస్తుంది. వాణిజ్య పరంగా సాగు చేసే గులాబీలను సగం వరకు విచ్చుకున్నప్పుడు మాత్రమే కోయాలి.

గులాబీల్లో సస్యరక్షణ:

పెంకు పురుగులు:

ఈ రకమైన పురుగులు రాత్రి పూట ఆకులపై దాడి చేసి ఆకులను తినేస్తాయి. వీటి నివారణకు మాలాథియాన్ 5 శాతం పొడిని సాయంత్రం పూట చల్లాలి.

పేను:

ఈ రకమైన పురుగుల దాడి వల్ల ఆకులు, మొగ్గలు పూర్తిగా నల్లబడతాయి. వీటి నివారణకు డైమిథోయేట్ 2 ఎంఎల్ లేదా మోనోక్రోటోఫాస్ 1.6 ఎంఎల్‌ను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

ఎర్రనల్లి:

వేడి ఎక్కువ ఉన్న సమయాల్లో ఎర్రనల్లి ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. దీనివల్ల మొక్కల ఆకులు పూర్తిగా రాలిపోయి పూల దిగుబడి తగ్గిపోతుంది. దీని నివారణకు 3 గ్రాముల నీటిలో కరిగే గంధకం లేదా డైకోఫాల్ 5 ఎంఎల్‌ను లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

తెగుళ్లు:

బూడిద తెగులు:

ఆరోగ్యకరమైన ఆకులపై తెల్లటి పొడి వంటి పదార్థం కనిపిస్తుంది. దీంతో ఆకులు ముడుచుకుపోతాయి. లేత కొమ్మల నిండా బూడిద ఉన్నట్లు కనిపిస్తుంది. దీని మూలంగా లేత కొమ్మలు ఎండిపోతాయి. పూలరేకులు ఎండి దిగుబడి తగ్గిపోతుంది. దీని నివారణకు డైనోకాఫ్ 1ఎంఎల్ లేదా కార్బండిజమ్ 1 గ్రాము లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

నల్ల మచ్చలు:

ఆకులకు ఇరువైపులా నల్లటి మచ్చలు ఏర్పడతాయి. దీంతో ఆకులు రాలిపోతాయి. వర్షాకాలంలో ఈ తెగులు ఎక్కువగా వస్తుంది. దీని నివారణకు కాప్టాన్ 2 గ్రాములు లేదా మాంకోజెబ్ 2 గ్రాములు లేదా కార్బండిజమ్ ఒక గ్రామును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

ఎండు రోగం:

ఈ తెగులు సోకిన కొమ్మలు పూర్తిగా నలుపు రంగులోకి మారతాయి. వేర్లు రంగు మారతాయి. మొక్కపై భాగం నుంచి భూమి మొదలు వరకు ఎండు ముఖం పడుతుంది. దీని నివారణకు కత్తిరించిన కొమ్మలకు రాగి ధాతు సంబంధమైన మందును (బైటాక్స్) పేస్టులా చేసి కత్తిరించిన ప్రదేశాల్లో పూయాలి. ఇది సాధ్యం కాకపోతే పశువుల పచ్చి పేడతో కొంత మట్టిని కలిపి పేస్టులా తయారు చేసి పూయవచ్చు. దీంతో కొంత వరకు తెగులును నివారించవచ్చు.

దళితుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జూపూడి



మాట్లాడుతున్న జూపూడి ప్రభాకరరావు

ఒంగోలు: ఈనెల 26 నుంచి ఏప్రిల్ 14 వరకు మొత్తం 82 రోజులపాటు నిర్వహించే 'గ్రామాలకు తరలండి' కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టనున్నారని టీడీపీ రాష్ట్ర అధికారప్రతినిధి జూపూడి ప్రభాకరరావు చెప్పారు. దళితుల సంక్షేమాన్ని ముమ్మరం చేసేందుకు సీఎం కృత నిశ్చయంతో ఉన్నారని, అందులో భాగంగానే ప్రతి దళిత వాడకు అధికారులు చేరుకొని వారి సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్టు పేర్కొన్నారు. ఏప్రిల్ 14న అంబేద్కర్ పుట్టిన రోజు వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. దళితుల ఆత్మగౌరవ పెంపునకు కృషి చేస్తున్న సీఎం పట్ల కృతజ్ఞత చాటుకునేందుకు చంద్రబాబు పుట్టిన రోజైన ఏప్రిల్ 20న 2 లక్షల మంది దళితులతో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు.

తద్వారా దళితులు టీడీపీ వైపు ఉన్నారనే విషయాన్ని స్పష్టం చేయాలని నిర్ణయించామన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కార్లు పొందిన లబ్ధిదారులు కార్ల మీద ఉన్న థాంక్యూ సీఎం అన్న స్టిక్కర్‌ను తొలగిస్తే ఆ కార్లు స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మూరి రవిచంద్ర పాల్గొన్నారు.

విలేజ్ మాల్స్‌ను ఉపసంహరించుకోవాలి

- న్యూ ప్రజా ఐక్యవేదిక ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న న్యూ ప్రజా ఐక్యవేదిక నాయకులు

ఒంగోలు టౌన్: చంద్రన్న విలేజ్ మాల్స్‌ను ఉపసంహరించుకోవాలని కోరుతూ న్యూ ప్రజా ఐక్య వేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వేదిక రాష్ట్ర కన్వీనర్ కె.సంజయ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చంద్రన్న విలేజ్ మాల్స్‌ను కార్పొరేట్ సంస్థల ఆధ్వర్యంలో నడపటం వల్ల పేద ప్రజల ఆహార భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. పేదల ఆహార భద్రతకు ఏర్పాటు చేసిన పీడీఎస్ విధానం ప్రైవేటుపరం చేయడం ద్వారా ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పుకోవడమేనన్నారు. గ్రామాల్లో చిల్లర వ్యాపారం చేసుకునేవారు కార్పొరేట్ విలేజ్ మాల్స్ పోటీని తట్టుకోలేక ఉన్న ఉపాధి కోల్పోయి వీధిన పడే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. వ్యవసాయం ద్వారా మేలురకం బియ్యం అందిస్తున్న ప్రభుత్వం తక్కువ కమతాలు కలిగిన రైతులు ఎక్కువగా పండించే ఎన్‌ఎల్‌ఆర్-145, 1001, 1010 రకాల పరిస్థితి గురించి ప్రభుత్వం ఆలోచించడం లేదన్నారు. ఇప్పటికే వేలిముద్రలు, ఐరిష్ గుర్తించకపోవడం వల్ల అనేక మంది పేద వృద్ధులు ఆహారంలేక మరణిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పేద ప్రజల ఆహార భద్రతకు శాపంగా మారిన చంద్రన్న విలేజ్ మాల్స్ ఏర్పాటును ప్రభుత్వం వెంటనే వెనక్కు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో న్యూ ప్రజా ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ పి.సునీల్, కో కన్వీనర్ ఎం.కళ్యాణ్ పాల్గొన్నారు.

డిప్యూటీ సర్వేయర్లుగా 20 మంది నియామకం



నియామక పత్రాలు అందజేస్తున్న జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి

ఒంగోలు టౌన్: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన 20 మందికి డిప్యూటీ సర్వేయర్లుగా నియమిస్తూ జాయింట్ కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో నియామక పత్రాలు అందజేశారు. ఆరు నెలల పాటు శిక్షణ పొందిన అనంతరం జిల్లాలోని మండలాలను వారికి కేటాయించనున్నారు. జిల్లాకు 20 మంది డిప్యూటీ సర్వేయర్లు రావడంతో జిల్లాలో సర్వేయర్ల కొరత తీరినట్లయింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిప్యూటీ సర్వేయర్లుగా నియమితులైన వారు అంకిత భావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్‌కు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. సర్వే అండ్ ల్యాండ్స్ ఏడీ బి.సురేంద్ర, కార్యాలయ సూపరింటెండెంట్ సంజీవరావు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

ఒంగోలు సబర్బన్: విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఒంగోలు విద్యుత్ డీఈ కార్యాలయం ముందు విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చేపట్టారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏళ్ల తరబడి ఆందోళన చేస్తున్నా పట్టించుకోవడం లేదని జేఏసీ అధ్యక్షుడు ఎం.శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సమస్యలపై పోరాటం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా జిల్లావ్యాప్తంగా ఉన్న విద్యుత్ డీఈల కార్యాలయాల ముందు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాలు చేపట్టామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు కె.పాపారావు, లక్ష్మణబాబు, శివనాగేశ్వరరావు, చంద్రశేఖర్, బాలాజీతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతులపై పొగాకు రైతులకు శిక్షణ

ఒంగోలు టూటౌన్: ఆధునిక పద్ధతుల్లో పొగాకు సాగుపై రైతులకు శిక్షణ ఎంతో అవసరమని టుబాకో బోర్డు ఎస్‌బీఎస్ ఆర్‌ఎం జి.ఉమామహేశ్వరరావు తెలిపారు. నూతన టెక్నాలజీపై హైదరాబాద్‌లోని ఎస్‌వీపీహెచ్‌ఎం సంస్థలో జిల్లాకు చెందిన రైతులకు మూడు రోజుల శిక్షణనిచ్చేందుకు 30 మంది రైతులను పంపించినట్లు చెప్పారు. ప్రస్తుతం ఈ సీజన్‌లో ఎస్‌బీఎస్ పరిధిలో 42 మిలియన్ కిలోల పంట ఉత్పత్తికి గాను 38 కిలోల పంట ఉత్పత్తి వస్తోందని ప్రాథమిక అంచనా వేసినట్లు తెలిపారు. ఇటీవల సీటీఆర్ఐ శాస్త్రవేత్తలతో కలిసి పొగాకు పంటను పరిశీలించారన్నారు. పంట సాగై రెండు నెలలు దాటిందని తెలిపారు. రైతులు నాణ్యమైన పంట పండించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించినట్లు చెప్పారు.

ఎస్సీ వర్గీకరణకు ప్రయత్నించాలి

ఒంగోలు సెంట్రల్:

ఎస్సీ వర్గీకరణకు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రయత్నించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యు బ్రహ్మయ్య మాదిగ డిమాండ్ చేశారు. స్థానిక ఎంసీపీ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాంతియుతంగా హైదరాబాద్‌లో దీక్ష చేస్తున్న మందకృష్ణ మాదిగను అక్కడ అక్రమంగా అరెస్టు చేశారన్నారు. తెలుగు రాష్ట్రాల్లో మానవ హక్కులను ఖూనీ చేస్తున్నారన్నారు. కృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో బి. నరసింహులు మాదిగ, వై విజయకుమార్, మల్లవరపు మస్తాన్ మాదిగ పాల్గొన్నారు.

అర్చకునికి వేతన బకాయిల చెల్లింపు

ఒంగోలు కల్చరల్:

నాగులుప్పలపాడు మండలం కనపర్తి ఏలేశ్వరస్వామి ఆలయ అర్చకుడైన చందలూరి శివపార్థుడు దుస్థితిని 'అర్చకుడి వేతనం కోసం జోలె' శీర్షికతో గత నెల 28వ తేదీన సాక్షి లో కథనం ప్రచురితమైంది. ఈ వార్తకు గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. కొంతమంది పెద్దలు పూనుకుని అర్చకుడి కష్టాలకు ముగింపు పలికేందుకు సిద్ధమయ్యారు. ఆరు రోజులపాటు కనపర్తితోపాటు కనపర్తి పంచాయతీ పరిధిలోని ఇంటింటికి తిరిగి విరాళాలను సేకరించి ఆలయ అర్చకుడు శివపార్థుడికి పెద్ద మనుషుల సమక్షంలో బుధవారం అందచేశారు. 2017 డిసెంబర్ వరకు అర్చకుడికి రావాల్సిన బకాయిలు చెల్లించారు.

మనస్థాపంతో రిమ్స్‌లో సూపర్‌వైజర్ ఆత్మహత్యాయత్నం

ఒంగోలు సెంట్రల్: రిమ్స్‌లో శానిటేషన్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న ఓ మహిళను మరో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్న వ్యక్తి దూషించడంతో సదరు మహిళ మనస్థాపంతో ఆత్మహత్యా యత్నం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ సంఘటన గత నెల 30వ తేదీన జరిగింది. ఈ ఘటనలో మహిళ సుగర్‌కు వాడే మందులను అధిక సంఖ్యలో మింగడంతో పరిస్థితి ఆందోళన కరంగా మారింది. రిమ్స్ ఐసీయూలో ఉంచి చికిత్సను అందిస్తున్నారు. ఆదే రోజు కొప్పోలుకు చెందిన బాధిత మహిళ ఫిర్యాదు మేరకు రిమ్స్ ఔట్‌పోస్టు పోలీసులు కేసు నమొదు చేసుకున్నారు. దీంతో పోలీసులు బుధవారం రిమ్స్‌లో విచారణ నిర్వహించారు. అయితే బాధితురాలిపై కుడా మరో మహిళా సూపర్‌వైజర్ తనను కుల దూషణ చేసిందనే ఫిర్యాదు మేరకు బుధవారం మరో ముగ్గురిపై అట్రాసిటీ కేసును పోలీసులు నమోదు చేశారు.

సావిత్రిబాయి పూలే బాటలో నడవాలి

కొత్తపట్నం:

ప్రతి విద్యార్థి సావిత్రిబాయి పూలే బాటలో నడవాలని ఇన్‌చార్జి హెచ్‌ఎం బి.నాగభూషణం అన్నారు. స్థానిక బొమ్మిశెట్టి సీతమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే విద్యాభివృద్ధికి, మూఢ నమ్మకాల నిర్మూలనకు ఎనలేని కృషి చేశారన్నారు. తొలుత ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీనియర్ ఉపాధ్యాయురాలు బి.రేచల్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఎం వెంకట్రావు, ఎం శివకుమార్, పర్రె వెంకట్రావు, ఎం శరత్‌చంద్రబాబు, చిరంజీవి, జి.నివేదిత, ఎం.వసుంధర, జీఎల్ సునంద, ఈ.శకుంతూలదేవి, కె.శ్యాముల పాల్గొన్నారు.

ఒంగోలు సెంట్రల్: సావితిబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. యాదవ జేఏసీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి జేఏసీ మహిళా అధ్యక్షురాలు ఆర్ ధనలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుల బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించి, స్త్రీలకు విద్యాబుద్ధులు నేర్పిన సావిత్రిబాయి సేవలను మరువలేనివన్నారు. ఎం లక్ష్మి, జె. కృష్ణ, టి. దొర, ఎం రాజు, కె. కోటి తదితరులు పాల్గొన్నారు. దళిత హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్‌భవన్‌లో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సమితి జిల్లా అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ ఆధ్వర్యంలో స్థానిక సంఘ కార్యాలయంలో నిర్వహించారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పి. విజేంద్ర బహుజన్ మాట్లాడుతూ పూలే తన భార్యకు చిన్న తనంలో విద్యను నేర్పించారన్నారు. ఈ విద్యను సావిత్రి బాయి మహిళలకు నేర్పించారన్నారు. కార్యక్రమంలో దాసరి శివాజీ, బి. మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు: మొదటి గురువు సావిత్రిబాయి పూలే అని బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు పర్రె వెంకట్రావు అన్నారు. సావిత్రి బాయి 187వ జయంతిని పురస్కరించుకుని స్థానిక బీటీఏ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిరాల శరత్‌చంద్ర, బత్తులనాగేంద్ర వదన్ తదితరులు పాల్గొన్నారు.


సావిత్రి జ్యోతిబాయి పూలేకు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


నివాళులర్పిస్తున్న బీటీఏ నాయకులు

పిరమిడ్ సోలార్‌స్టిల్‌తో స్వేద జలం తయారీ

ఒంగోలు: స్థానిక పేస్ ఇంజినీరింగ్ కాలేజీలో పిరమిడ్ సోలార్ స్టిల్ ప్రాజెక్టును మెకానికల్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు రూపొందించారు. ఈ ప్రాజెక్టును ఆర్.గోపి, ఎ.నరేంద్రనాథ్, టి.సుమంత్, డి.సతీష్ అనే విద్యార్థులు ప్రొఫెసర్ డాక్టర్ సుకుమార్ పుహాన్, జ్యోతి ప్రకాష్‌బోల్, మాధవ సెల్వన్ మార్గదర్శకత్వంలో రూపొందించారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్వేదజలం(డిస్టిల్డ్ వాటర్) తయారు చేయవచ్చన్నారు. ఈ వాటర్‌ను బ్యాటరీలలోను, పరిశ్రమల అవసరాలకు తక్కువ ఖర్చుతో , సౌరశక్తి, ఉష్ణనీటితో తయారుచేశారు. ఇది పర్యావరణానికి ఎటువంటి హానీ కలిగించదని, తక్కువ నిర్వహణావ్యయంతో రూపొందించామని విద్యార్థులు తెలిపారు. కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాసన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నగేష్‌లు అభినందించారు.


పిరమిడ్ సోలార్ స్టిల్ రూపొందించిన పేస్ విద్యార్థులు

7న సుదర్శన లక్ష్మీనారసింహ యజ్ఞం

ఒంగోలు కల్చరల్: బ్రాహ్మణ సేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక గడియారం వారి వీధిలోని కోదండ రామస్వామి ఆలయంవద్ద ఈ నెల 7వ తేదీ ఆదివారం ఉదయం 7 గంటలకు సుదర్శన లక్ష్మీనారసింహ యజ్ఞాన్ని నిర్వహించనున్నట్లు సేవాసమితి అధ్యక్షుడు సీవీఎల్ సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి ధేనువకొండ వెంకట సుబ్బయ్య వెల్లడించారు. స్థానికంగా బుధవారంఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వివరాలను వెల్లడించారు. భద్రాచల దేవస్థాన ఉప ప్రధాన అర్చకులు కోటి రామస్వరూప రాఘవాచార్యులు ఆధ్వర్యంలో పాంచరాత్ర ఆగమానుసారం యజ్ఞం జరుగుతుందన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో సేవాసమితి కోశాధికారి మునిపల్లె వెంకట సుబ్రహ్మణ్య శర్మ, మహంకాళి వెంకట శేషయ్య, సముద్రాల భీమ శంకర శాస్త్రి, కుమార్ పాల్గొన్నారు.



శర్మ కళాశాల విద్యార్థుల ర్యాలీ

ఒంగోలు కల్చరల్: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక సీఎస్ఆర్ శర్మ కళాశాల విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, జాతీయ సేవా పథకం వలంటీర్లు, ఎన్‌సీసీ క్యాడెట్లు సీతారాంపురంలో ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్యంగా జీవించేందుకు అనుసరించాల్సిన పద్ధతులు, పౌష్టిక ఆహారాన్ని తీసుకోవలసిన ఆవశ్యకత, దేశభక్తి, పరోపకారం, పరిసరాల పరిశుభ్రత వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ర్యాలీలో శర్మ కళాశాల విద్యార్థులతో పాటు కళాశాల ప్రిన్సిపల్ మొలకలపల్లి శ్రీనివాస రావు, సూపరింటెండెంట్ శివకుమార్, అధ్యాపకులు లెఫ్టినెంట్ కె. రవికుమార్, కె గంగాధరరావు, లైబ్రేరియన్ బ్రహ్మయ్య, శిఖామణి, హనుమంత రావు, భాస్కర్, గాయత్రి, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ మాజేటి వెంకట సుబ్బయ్య శాస్త్రి, ఎన్‌సీసీ ఆఫీసర్ కె. మనోజ్ఞకుమార్, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న శర్మ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

విజయవంతంగా శస్త్రచికిత్స



ఒంగోలు సెంట్రల్: జిల్లాలో మొదటి సారిగా టోటల్ నీ రిప్లేస్‌మెంట్ రివిజన్ శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించిన్నట్లు డాక్టర్ అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. స్థానిక సంఘమిత్ర వైద్యశాలలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. సుబ్బాయమ్మ అనే మహిళ తిరుపతిలో మూడేళ్ల మోకాళ్ల మార్పిడి శస్త్ర చికిత్సను చేయించుకున్నారని, అయితే నొప్పి ఎక్కువగా ఉండటంతో తమ వైద్యశాలను సంప్రదించారన్నారు. పరీక్షించగా మరలా శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం ఉండటంతో విజయవంతంగా నిర్వహించిన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ పీవీ రవీంద్రరెడ్డి, ఎండీ డాక్టర్ డి. తిరుమల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గృహ రుణమేళాను సద్వినియోగం చేసుకోండి

ఒంగోలు: బ్యాంకు పరిధిలో ఫిబ్రవరి వరకు గృహ రుణమేళా నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు రీజనల్ మేనేజర్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. తన ఛాంబర్‌లో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పంట రుణాల సీజన్ తగ్గిన దృష్ట్యా గృహ రుణాలను పెంచుకోవాలని నిర్ణయించామన్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు గృహరుణంతీసుకునే లబ్ధిదారుడు ఒకశాతం ప్రాసెసింగ్ ఫీజు కింద చెల్లించేవారని, ఫిబ్రవరి మాసాంతం వరకు ఈ ఫీజు చెల్లించాల్సిన అవసరం ఉండదన్నారు. అదే విధంగా రూ.50 లక్షలకు పైన గృహ రుణం తీసుకునేవారికి 0.5శాతం వడ్డీ రాయితీ కూడా వర్తిస్తుందన్నారు. సమావేశంలో సీనియర్‌మేనేజర్లు రమేష్, నాయక్, ఎంఎండొంక బ్రాంచి మేనేజర్ మురళీకృష్ణ పాల్గొన్నారు.

'ఉమ్మెత్త'ను జంతువులు ఎందుకు తినవు?



పి. నీలకంఠయ్య
స్కూల్ అసిస్టెంట్,
జెడ్పీహెచ్ఎస్, కమ్మకండ్రిగ,
చిత్తూరు జిల్లా.

10th Class Special
బయాలజీ (తె.మీ.)


విసర్జన - వ్యర్థాల తొలగింపు వ్యవస్థ

సజీవుల మనుగడకు, వివిధ జీవక్రియల నిర్వహణకు శక్తి అవసరం. జీవులన్నీ జీవక్రియల నిర్వహణలో వివిధ రకాల పదార్థాలను ఉపయోగిస్తాయి. ఫలితంగా అనేక రకాల పదార్థాలు ఉత్పన్నమవుతాయి. వీటిలో హాని చేసే పదార్థాలను విసర్జించి, కొన్నింటిని వేరే రూపంలోకి మార్చుకుని నిల్వచేసుకుంటాయి. విసర్జన.. సజీవుల్లో జరిగే ఒక జీవక్రియ.

మన శరీరంలో ఉత్పన్నమయ్యే కార్బన్ డై ఆక్సైడ్, నత్రజని సంబంధిత వ్యర్థాలైన అమ్మోనియా, యూరియా, యూరికామ్లం, పైత్యరస వర్ణకాలు, అదనపు లవణాలు ఉంటాయి. కాబట్టి వీటిని శరీరం బయటికి విసర్జించాలి.

మానవ విసర్జక వ్యవస్థ

మానవుడిలో ఒక జత మూత్రపిండాలు, మూత్ర నాళాలు, మూత్రాశయం ఉంటాయి. మూత్రపిండం చిక్కుడుగింజ ఆకారంలో, ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఉదర కుహరంలో పృష్టశరీర కుడ్యానికి మూత్రపిండాలు అతుక్కుని వెన్నెముకకు ఇరువైపులా అమరి ఉంటాయి.



విసర్జన వ్యవస్థ


మూత్రపిండంలో పుటాకారంగా ఉన్న లోపలితలం మధ్యలోని పల్లాన్ని 'హైలస్' అంటారు. దీనిద్వారా వృక్కధమని మూత్రపిండంలోకి, వృక్కసిర మూత్రనాళం వెలుపలికి వస్తాయి. అంతర్నిర్మాణంలో ముదురు గోధుమ వర్ణంలో ఉన్న వెలుపలి భాగాన్ని 'వల్కలం'అని, లేత గోధుమ వర్ణంలో ఉన్న లోపలి భాగాన్ని 'దవ్వ' అని అంటారు. ప్రతీ మూత్రపిండంలో 1మిలియన్ కంటే ఎక్కువ నెఫ్రాన్‌లు ఉంటాయి.

ప్రతి నెఫ్రాన్‌లోనూ మాల్ఫీజియన్ దేహం, వృక్కనాళిక ఉంటాయి. మాల్ఫీజియన్ దేహంలో రక్తకేశనాళికలు గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. దీన్ని 'గ్లామెరూలస్' అంటారు. గ్లామెరూలస్‌లో అధివాహి ధమనిక వ్యాసం.. అపవాహిధమనిక వ్యాసం కంటే ఎక్కువగా ఉంటాయి. దీంతో గుచ్ఛంలో పీడనం పెరిగి దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి. వృక్కనాళికలో సమీపస్థ సంవళితనాళం, హెన్లీశిక్యం, దూరస్థ సంవళిత నాళాలు ఉంటాయి. వృక్కనాళిక సంగ్రహణ నాళం ద్వారా చివరికి ద్రోణిలోకి తెరుచుకుంటుంది.

మూత్రం ఏర్పడే విధానం

మూత్రాశయంలో 700-800 మి.లీ. మూత్రం నిల్వ ఉంటుంది. మానవుడు రోజుకు సుమారు 1.6-1.8 లీటర్ల మూత్రాన్ని విసర్జిస్తాడు.

మూత్రం లేత పసుపురంగు ద్రవం. రక్తంలోని హిమోగ్లోబిన్ విచ్ఛిన్నమైనప్పుడు ఏర్పడే యూరోక్రోమ్ అనే పదార్థం ఈ రంగుకు కారణం. అదే విధంగా మూత్రంలో 96శాతం నీరు, 2.5శాతం కర్బన పదార్థాలు (యూరియా, యూరిక్ ఆమ్లం, క్రియాటిన్ మొదలైనవి) ఉంటాయి.



మూత్రం తయారీ విధానం

మూత్రపిండాలు పనిచేయకపోవడం

వివిధ కారణాల వల్ల మూత్రపిండాలు పనిచేయడం ఆగిపోతే శరీరంలో నీరు, వ్యర్థ పదార్థాలు నిండిపోతాయి. ఈ దశను 'యురేమియ' అంటారు. ఫలితంగా కాళ్లు, చేతులు ఉబ్బుతాయి. దీనికి పరిష్కారంగా డయాలసిస్ యంత్రంతో రక్తాన్ని వడకడతారు. దీన్నే 'హిమోడయాలసిస్' అని అంటారు. ఈ సమస్య దీర్ఘకాలిక పరిష్కారం కోసం మూత్రపిండ మార్పిడి చేస్తారు. దాతల నుంచి అవయవాలను సేకరించి అమరుస్తారు. మానవుడిలో ఊపిరితిత్తులు, చర్మం, కాలేయం అనుబంధ విసర్జకాంగాలు.

మొక్కలు కూడా విసర్జనను జరుపుకొంటాయి. వీటిలో ప్రత్యేకమైన అవయవాలు లేవు. వ్యర్థాలు ఏర్పడే ప్రక్రియ మొక్కల్లో చాలా నెమ్మదిగా జరుగుతుంది. బాష్పోత్సేకం, బిందుస్రావం వ్యర్థాలను పండ్లల్లో రాఫైడ్‌లుగా నిల్వ చేసి మొక్కలు బయటికి పంపుతాయి. పిండిపదార్థాలు, ప్రొటీన్‌లు, కొవ్వులు అనేవి ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు. ఆల్కలాయిడ్‌లు, టానిన్‌లు, రెసిన్‌లు, జిగురులు, లేటెక్స్ మొదలైనవి ద్వితీయ జీవక్రియోత్పన్నాలు. ఇవి ఆర్థిక ప్రాధాన్యం కలవి.

గుర్తుంచుకోవాల్సిన అంశాలు

1. మూత్రపిండ అంతర్నిర్మాణం
2. నెఫ్రాన్ నిర్మాణం
3. మూత్రం ఏర్పడే విధానం
4. హిమోడయాలసిస్
5. వివిధ జీవుల్లో విసర్జక వ్యవస్థ
6. ఆల్కలాయిడ్‌లు
7. మూత్రపిండం అధ్యయనం-ప్రయోగశాల కృత్యం

ముఖ్య ప్రశ్నలు-జవాబులు

1. మొక్కల్లో తయారయ్యే పదార్థాలను ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు, ద్వితీయ జీవక్రియోత్పన్నాలుగా వర్గీకరిస్తారు. ఈ రెండింటికీ ఒక్కో ఉదాహరణ రాయండి.

జ. **ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు.**
ఉదా: పిండిపదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వులు.
ద్వితీయ జీవక్రియోత్పన్నాలు:
ఉదా: ఆల్కలాయిడ్‌లు, రెసిన్‌లు, టానిన్‌లు, జిగుర్లు, లేటెక్స్.

2. జంతువుల నుంచి రక్షించుకోవడానికి మొక్కలు అనుసరించే విధానాలను మీ గ్రామంలో ఉన్న రెండు మొక్కలను ఉదాహరణగా తీసుకుని వివరించండి.

జ. **ఉమ్మెత్త:** ఈ మొక్కలో 'స్కోపాలమైన్' అనే ఆల్కలాయిడ్ విషపూరితంగా ఉండటం వల్ల వీటిని జంతువులు తినవు.
అత్తిపత్తి: తాకిన వెంటనే ఇవి ముడుచుకుంటాయి. తమనుతాము రక్షించుకుంటాయి.

3. మానవ శరీరంలో మూత్రపిండం ఒక ముఖ్యమైన విసర్జకావయవం. మానవుడిలో విసర్జన క్రియను అదనపు విధిగా నిర్వహించే అవయవాలు, అవి విసర్జించే పదార్థాల పేర్లు రాయండి.

జ. ***అనుబంధ విసర్జకావయవాలు***
i) ***ఊపిరితిత్తులు:*** CO_2, నీటి ఆవిరి
ii) ***చర్మం:*** లవణాలు అధికంగా ఉన్న నీటిని చెమట రూపంలో విసర్జిస్తుంది
iii) ***కాలేయం:*** యూరోక్రోమ్, పైత్యరస వ్యర్థాలు
iv) ***పెద్దపేగు:*** కాల్షియం, మెగ్నీషియం, ఐరన్‌ల లవణాలు

4. మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి, అందులోని భాగాలను మీరు పరిశీలించారు కదా, అయితే ఈ ప్రయోగం ఎలా నిర్వహించాలో వివరించండి.

జ. మూత్రపిండం బాహ్య, అంతర లక్షణాలను తెలుసుకోవడానికి మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి కింది విధంగా పరిశీలించాను.


కావాల్సిన పదార్థాలు: మాంసం కొట్టులో సేకరించిన మేక లేదా గొర్రె మూత్రపిండం లేదా మూత్రపిండ త్రీడీ నమూనా, పదునైన బ్లేడ్, ట్రే, నీరు.


మూత్రపిండం నిలువుకోత

పరిశీలనా విధానం:
i) మేక లేదా గొర్రె మూత్రపిండాన్ని సేకరించి, రక్తమంతా పోయేలా నీటితో శుభ్రంగా కడిగాను.
ii) పూర్తిగా ఆరిన తర్వాత దాన్ని ఒక ట్రేలో ఉంచి జాగ్రత్తగా పరిశీలించి, నోట్‌బుక్‌లో పరిశీలనలు నమోదు చేశాను.
iii) ఒక పదునైన బ్లేడు లేదా స్కాల్‌పెల్ సాయంతో మూత్రపిండాన్ని నిలువుగా కట్ చేసి, అంతర్గత నిర్మాణాన్ని పరిశీలించాను.

ఫలితాలు:
i) మూత్రపిండాలు చిక్కుడుగింజ ఆకారంలో ఉన్నాయి.
ii) ముదురు ఎరుపు రంగులో ఉన్నాయి.
iii) మూత్రపిండంపై గ్రంథుల్లాంటి నిర్మాణాలు అతుక్కుని ఉన్నాయి.
iv) హైలస్ ద్వారా వృక్కధమని లోనికి ప్రవేశిస్తుంది. వృక్కసిర, మూత్రనాళం వెలుపలికి వస్తాయి.

5. విసర్జక వ్యవస్థలో నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణమని దేన్ని పేర్కొంటారు. దాని బొమ్మ గీసి భాగాలు గుర్తించండి. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం ఏమిటి?



నెఫ్రాన్ నిర్మాణం

జ. విసర్జక వ్యవస్థలో నెఫ్రాన్‌ను నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణం అంటారు. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం గ్లామెరూలస్‌లో పీడనం పెరిగి, దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి.

6. కింది చిత్రాల్లో ఉన్న జీవుల్లోని విసర్జక వ్యవస్థలను పట్టిక రూపంలో రాయండి


A


B


C


D

జ.

జీవిపేరు / వర్గం	విసర్జక వ్యవస్థ
ప్రోటోజోవా	కణం ఉపరితలం నుంచి వ్యాపనం ద్వారా
అనెలిడా	నెఫ్రీడియా
ఆర్థ్రోపొడ	హరిత గ్రంథులు, మాల్ఫీజియన్ నాళికలు
మానవుడు	మూత్రపిండాలు

How is the girl related to the boy?

BLOOD RELATIONS

In this chapter a relationship between two persons is to be established based on a single statement or relationship within the whole family based on a group of statements.

First let us look at the relations:

» Father's or mother's son: Brother
» Father's or mother's daughter: Sister
» Father's or mother's father: Grandfather
» Father's or mother's mother: Grandmother
» Father's or mother's brother: Uncle
» Father's or mother's sister: Aunt
» Uncle's or aunt's son or daughter: Cousin
» Brother's or sister's son: Nephew
» Brother's or sister's daughter: Niece
» Brother's wife: Sister-in-law
» Sister's husband: Brother-in-law
» Son's or daughter's son: Grandson
» Son's or daughter's daughter: Granddaughter
» Son's wife: Daughter-in-law
» Daughter's husband: Son-in-law

Family Tree:

The relations among the members of a family can be represented in a family tree. The following method is used to represent the relations.

1) A male member is represented by a (+) sign and a female is represented by a (–) sign.
2) A parent-child relationship is denoted by a vertical or diagonal line where parent is at the top and child is at the bottom.

Parent | (or) Parent /
Child Child

3) A wife and husband relation is denoted by a double arrow between them. (husband ⇔ wife)
4) A sibling relation (brother - brother / brother - sister / sister - sister) relation is represented by a horizontal line between them. (brother —— sister)
5) If data is insufficient to draw a conclusion, then it is denoted by a question mark (?).

MODEL PROBLEMS

1. Introducing a girl, a boy says, "She is the daughter of my father's only brother-in-law". How is the girl related to the boy?
1) Sister-in-law
2) Granddaughter
3) Cousin 4) Daughter
5) None of these

2. Pointing to Sam in a photograph Samridhi said, "His brother's father is the only son of my grandfather." How is Samridhi related to the Sam in the photograph?
A) Mother B) Aunt
C) Sister D) Daughter
1) D 2) B 3) A
4) C 5) None of these



BANK
POs, Clerks
Special
Reasoning

3. Rahul said, "The boy in that picture is the brother of the daughter of my paternal grand- father's only son". How is the boy in the picture related to Rahul?
1) Cousin 2) Father
3) Nephew 4) Brother
5) None of these

4. Pointing to the photograph of a woman, Rohit said, "The woman in the photograph is the mother of the only daughter-in-law of my mother." How is the woman related to Rohit?
1) Aunt 2) Wife
3) Daughter 4) Mother-in-law
5) Daughter-in-law

Directions (5-6): Study the following information carefully and answer the questions given below:

U is the sister of S. S is the son of Y. Y is the only child of D. D is married to X. D is the sister of P.

5. If T is the daughter-in-law of X, how T is related to S?
1) Father 2) Sister
3) Mother 4) Cousin
5) Cannot be determined

6. How is D related to U?
1) Cannot be determined
2) Grandfather 3) Uncle
4) Grandmother 5) Aunt

Directions (7-11): Study the following information carefully and answer the questions given below:

Seven people - P, Q, R, S, T, U and V - are related to each other in some or the other way. Each person is different age, but not necessarily in the same order.

(Note : It is assumed that the husband is older than the wife.)

T is older than V but younger than U. P is the mother of Q. R is the sister-in-law of P. R is unmarried. T is the daughter-in-law of S. S is the eldest member of the family. U is the father of only R and V. U does not have any sibling. V does not have any son. R is older than V. The third eldest member of the family is 54 years old. The youngest member of the family is 4 years old.

7. If in the given arrangement, Q + V = 31, then what is the possible age of R?
1) 27 2) 56 3) 23
4) 59 5) 30

8. If P is 24 years old, what will be the sum of ages of P and T?
1) 28 2) 78 3) 64
4) 49 5) 75

9. How is T related to Q?
1) Grandmother 2) Granddaughter
3) Aunt 4) Mother-in-law
5) Mother

10. If M is married to S, then how is S related to R?
1) Grandmother 2) Granddaughter
3) Grandfather 4) Uncle
5) Cannot be determined

11. Who amongst the following is/are younger than V?
1) Both P and U
2) Only Q 3) Only P
4) Both P and Q 5) No one

Prepared By:
N. Nagireddy, *Subject Expert*

Key & Explanation

1) My father's only brother-in-law ⇒ My only uncle
∴ Daughter of ***my father's only brother-in-law*** ⇒ daughter of ***my only uncle***
Daughter of my only uncle ⇒ My cousin
Therefore the boy says the girl is his cousin. ***Ans:*** 3

2) His brother's father ⇒ his father
Only son of my grandfather ⇒ my father
∴ "His brother's father is the ***only son of my grandfather***" ⇒ "His father is ***my father***"
⇒ Both Sam and Samridhi have same father.
∴ Sam and Samridhi are siblings in which Sam is male and Samridhi is female.
⇒ Samridhi is Sam's sister. ***Ans:*** 4

3) My paternal grandfather's only son ⇒ my father
Daughter of ***my paternal grandfather's only son*** ⇒ daughter of ***my father***
∴ Daughter of my father ⇒ My sister
Brother of my sister ⇒ My brother ***Ans:*** 4

4) Only daughter-in-law of my mother ⇒ My wife (∵ statement is given by a male)
∴ Mother of **only daughter-in-law of my mother** ⇒ Mother of **my wife**
Mother of my wife ⇒ My mother-in-law
∴ The woman in photograph is Rohit's mother-in-law. ***Ans:*** 4

(5-6):
U is the sister of S ⇒ U —— S
S is the son of Y ⇒ Y / S+
∴ U is the daughter of Y ⇒

Y
S —— U
\+ –

Y is the only child of D and D is married to X ⇒
D ⇔ X
/
Y

D is the sister of P ⇒ D —— P
∴ X is a male
Now combining the relations

X ⇔ D —— P
(+) | (–) (?)
Y
(?)
S —— U
(+) (–)

5) If 'T' is daughter-in-law of X, then 'T' should be the wife of Y and hence the mother of S. ***Ans:*** 3

6) 'D' is the mother of parent of 'U'. Therefore D is the grandmother of U. ***Ans:*** 4

(7-11):
T is older than V but younger than U
⇒ T > V and U > T
∴ U > T > V
P is mother of Q and R is sister-in-law of P.

P ⇔ —— R
– + –
Q
⇒ P, R > Q

T is the daughter-in-law of S and S is eldest member of family.

S
/
⇔ T
\+ –

U is the father of only R and V. Therefore V got married to P.

U
\+
P ⇔ V R
\+ –
Q

U doesn't have any sibling means U should get married to T.

S
U ⇔ T
–
P ⇔ V R
– + –
Q
–

R is older than V
⇒ S > U > T > R > V > P > Q
∴ T = 54 Q = 4

7) If Q + V = 31 ⇒ V = 31 – 4 = 27
S > R > V
⇒ 54 > R > 27
The possible value of 'R' from the options is 30 ***Ans:*** 5

8) T = 54 P = 24
∴ P + T = 78 ***Ans:*** 2

9) T is the grandmother of Q. ***Ans:*** 1

10) If M is married to S, S is the husband (As S is eldest in the family) and M is the wife. Hence S is the grandfather of R ***Ans:*** 3

11) Both P and Q are younger than V ***Ans:*** 4

నాన్నా చెప్పవా

మనిషి కన్నా జీర్ణ వ్యవస్థ పొడవుగా ఎందుకుంటుంది?




చిన్న చిన్న పురుగులు, వాన పాముల్లాంటి జీవుల జీర్ణవ్యవస్థకు సంబంధించిన నాళాలు నోటి నుంచి పాయువు దాకా, దాదాపుగా ఆ జీవులంత పొడవుంటాయి. కాని పెద్ద పెద్ద జీవుల్లో మాత్రం వాటి జీర్ణవ్యవస్థ వాటి శరీరపు పొదవుకన్నా ఎన్నో రెట్లు పొడవుగా గాని లేదా ఉపరితల వైశాల్యంలో చాలా విశాలంగా గాని ఉంటుంది. ఉదాహరణకు ఒక మనిషి పొడవు కన్నా 'అన్నవాహిక – కడుపు సంచి – చిన్న పేగులు– పెద్ద పేగుల' తో కూడిన అతని జీర్ణవ్యవస్థ 10–12 రెట్లు ఎక్కువ పొడవుగా వుంటుంది. దాని పొడవు సుమారు 10 మీటర్లకు పైగానే వుంటుంది. ఎందుకు ఇలా ఉంటుందో స్పష్టంగా అర్థం కావాలంటే ముందుగా ఒక చిన్న పురుగు మనిషంత పెద్దగా మారినట్లుగా ఊహించుకోవలసి వుంటుంది.


10 సెం.మీ.ల పొడవుండే వాన పాము 20 రెట్లు పెద్దగా మారిందనుకుందాం (మనిషంత పొడవుగా). ఇలా జరిగినప్పుడు దాని పొడవు, వెడల్పు, మందం అన్నీ మారతాయి. అప్పుడు దాని బరువు మునపటి బరువుకన్నా 80,000 రెట్లు (10X20X20X20) పెరుగుతుంది. బరువుతో సమానంగా దానిలోని జీవకణాల సం ఖ్య, వాటి అవసరాలు కూడా పెరుగుతాయి.


10 సెం.మీ.ల వానపామును 20 రెట్లు పెద్దగా చేసినప్పుడు దాని జీర్ణనాళం 200 సెం.మీ. (10X20) పొడవవుతుంది. ఆ జీర్ణనాళపు మందం కూడా పెరిగి అది 200 రెట్లు పెద్దగా (10X20) అవుతుంది. అయితే పెరిగే ఈ మందం వల్ల ఎలాంటి ప్రత్యేక ప్రయోజనమూ చేకూరదు. మొత్తానికి వానపాములోని జీవకణాల సంఖ్య 80,000 రెట్లు పెరిగితే, దాని జీర్ణనాళం మాత్రం పొడవులో 20 రెట్లు, ఉపరితల వైశాల్యంలో 4000 రెట్లు పెద్దగా మారుతుంది. అయితే శరీరంలోని జీవకణాల సంఖ్యతో పోల్చినప్పుడు జీర్ణనాళపు ఈ ఉపరితల వైశాల్యం ఏ మాత్రం సరిపోదు. అంత కన్నా 10–15 రెట్లకు పైగా వైశాల్యం కావలసి వుంటుంది. సరిగ్గా ఈ కారణం వల్లనే మనిషి జీర్ణాశయం అతని కన్నా చాలా రెట్లు పెద్దగా వుంటుంది.

అంకెలు కలపండి రంగులు వేయండి




పూరించండి





కుడివైపున కొన్ని బ్రాకెట్స్, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీష్ పదం మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి




F	S	K	A	T	I	N	G	H	O	C	K	E	Y	V
V	U	S	B	J	T	M	P	W	O	L	P	T	D	W
P	T	N	P	B	O	O	T	S	F	Y	S	A	L	T
S	N	O	W	M	A	N	Y	C	C	S	T	O	R	M
E	F	W	T	Z	L	S	E	I	R	R	U	L	F	S
S	F	M	L	E	E	L	Y	E	O	Y	Y	D	N	E
E	O	O	M	E	M	I	A	U	M	A	V	O	I	R
K	G	B	S	W	O	P	S	B	L	F	W	G	H	U
A	N	I	H	V	B	P	A	P	W	B	M	N	S	T
L	I	L	O	B	B	E	N	N	L	O	L	I	K	P
F	D	E	V	D	U	R	D	O	Q	U	N	H	I	L
X	I	N	E	D	B	Y	W	W	X	J	P	S	I	U
Z	L	K	L	N	I	E	L	D	T	L	D	I	N	C
F	S	V	V	L	R	K	T	F	I	R	D	F	G	S
T	S	C	R	A	P	E	R	J	W	W	H	I	T	E

BOOTS
DRIFT
FISHING
FLAKES
FLURRIES
FUN
HOCKEY
ICY
PLAY
PLOW
SALT
SAND
SCRAPER
SCULPTURE
SHOVEL
SKATING
SKIING
SLIDING
SLIPPERY
SNOWBALL
SNOWBLOWER
SNOWMAN
SNOWMOBILE
STORM
WHITE


పైన కొన్ని పదాలు ఉన్నాయి. పక్కన ఉన్న పజిల్‌లో ఆ పదాలు ఎక్కడున్నాయో కనిపెట్టండి చూద్దాం!






ఈ రెండు బొమ్మల మధ్య 8 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

దారి కనుక్కోండి





ఈ బాతుపిల్ల అసలు నీడ ఏదో కనిపెట్టండి చూద్దాం!

'మాతృదేవోభవ'పై గరికపాటి ప్రసంగం నేడు

ఒంగోలు కల్చరల్: ప్రముఖ సహస్రావధాని డాక్టర్ గరికపాటి నరసింహారావు గురు, శుక్రవారాల్లో ఒంగోలులో సాహిత్య కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. గురువారం సాయంత్రం 6 గంటలకు స్థానిక శ్రీగిరి వెంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే కార్యక్రమంలో గరికపాటి ముఖ్య వక్తగా పాల్గొని 'మాతృదేవో భవ' అనే అంశంపై ఉపన్యసిస్తారు. 5వ తేదీన జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో స్థానిక తాతా కల్యాణ మండపంలో నిర్వహించనున్న సాహిత్య సభలో గరికపాటి ఉపన్యసించనున్నారు.

నాయీ బ్రాహ్మణులకు సబ్సిడీ రుణాలు

నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ చైర్మన్ నాగేశ్వరరావు



మార్కాపురం: నాయీబ్రాహ్మణ ఫెడరేషన్ ఏర్పాటుతో నాయీ బ్రాహ్మణులకు ప్రత్యేకంగా సబ్సిడీ రుణాలు అందించేందుకు చర్యలు చేపట్టినట్లు నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ జి.నాగేశ్వరరావు అన్నారు. మార్కాపురం పంచాయతీరాజ్ అతిథి గృహంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ ద్వారా రూ.160 కోట్లు ఈ ఏడాదిలో రుణాలు అందజేస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో 10 నుంచి 15కు తగ్గకుండా నాయీ బ్రాహ్మణ సొసైటీలు ఏర్పాటు కావాలన్నారు. సొసైటీ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న 23 రోజుల్లో గుర్తింపు లభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఒక్కొక్క సొసైటీకి లక్ష రుణం ఇస్తారన్నారు. దేవాలయాల్లో వివిధ వృత్తుల్లో పనిచేస్తున్న నాయీబ్రాహ్మణులు ఇనాం భూములు అనుభవించేందుకు జీఓ 39ని విడుదల చేసినట్లు తెలిపారు. సమావేశంలో మిరియాల సుబ్బయ్య, మున్సిపల్ కౌన్సిలర్ చెప్పల్లి ఆంజనేయులు, నాయకులు కాకర్ల చెన్నకేశవ ప్రసాద్, వెంకటేశ్వర్లు, మిరియాల వెంకటేశ్వర్లు, దూపాటి ఎలమంద, తరిగొప్పుల రామయ్య, రిటైర్డు వెటర్నరీ ఉద్యోగి పాలెం చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ క్రికెట్ టీంలో సీఈసీ విద్యార్థి



చీరాల: జేఎన్‌టీయూ కాకినాడ క్రికెట్ జట్టులో చీరాల ఇంజినీరింగ్ కాలేజీ ఎంబీఏ ప్రథమ సంవత్సరం విద్యార్థి డి.తుమ్మల్ స్థానం సంపాదించాడు. ఎనిమిది జిల్లాల నుంచి 200 మంది క్రీడాకారులు ఎంపిక పోటీలో పాల్గొనగా తమ కాలేజీ విద్యార్థికి జట్టులో చోటుదక్కిందని సీఈసీ సంయుక్త కార్యదర్శి తేళ్ల అశోక్‌కుమార్ తెలిపారు. తుమ్మల్‌ను కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.సురేష్‌బాబు, పీడీ కె.శ్రీనివాసరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

క్రీడల ద్వారా రాష్ట్ర ఔన్నత్యాన్ని చాటాలి

రాష్ట్రస్థాయి సీనియర్ బాలుర అంతర్ జిల్లా ఫుట్‌బాల్ పోటీల ప్రారంభ సభలో లకిరెడ్డి బాలిరెడ్డి

మైలవరం: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలగజేస్తాయని, క్రీడాకారులు ప్రతిభ కనబర్చి రాష్ట్ర ఔన్నత్యాన్ని ఇతర రాష్ట్రాల్లో తెలియజేయాలని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ లకిరెడ్డి బాలిరెడ్డి అన్నారు. మైలవరం డాక్టర్ హనిమిరెడ్డి స్టేడియంలో ప్రారంభమైన 3వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి సీనియర్ బాలుర అంతర్ జిల్లా ఫుట్‌బాల్ పోటీలకు బుధవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మ్యాచ్‌లను తిలకించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు క్రీడాకారుల మధ్య సోదరభావాన్ని పెంపొందించాలన్నారు. ప్రతిభతో గుర్తింపు తెచ్చుకోవాలని తెలిపారు. క్రీడాకారులకు ఉద్యోగావకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయని భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం వైస్ ప్రెసిడెంట్ డి. జగన్నాథరెడ్డి, కార్యదర్శి మలిరెడ్డి శ్రీనివాసు పాల్గొన్నారు. ముందుగా అతిథులు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ పోటీలలో రాష్ట్రంలోని 13కుగాను 10 జిల్లాల క్రీడాకారులు మాత్రమే పాల్గొన్నారు. రెండవ రోజు బుధవారం కడప, తూర్పు గోదావరి జిల్లాల మధ్య జరిగిన పోటీలో కడప 1–0 గోల్‌తో విజయం సాధించింది. నెల్లూరు, పశ్చిమ గోదావరి మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా మిగిలింది. కృష్ణా జిల్లా ప్రకాశం జిల్లా మధ్య హోరాహోరీగా జరిగిన మ్యాచ్‌లో కృష్ణా జిల్లా ప్రకాశంపై 1–0 గోల్‌తో విజయం సాధించింది. చిత్తూరు జిల్లా కర్నూల్‌పై 2–1 గోల్స్‌తో విజయం సాధించింది, తూర్పు గోదావరి జిల్లా గుంటూరు జిల్లాపై 2–1 గోల్స్‌తో విజయం సాధించింది, నెల్లూరు జిల్లా తూర్పు గోదావరి జిల్లాపై 1–0 గోల్‌తో విజయం సాధించింది.

ట్రైనింగా.. చలో బాపట్ల!

- డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్‌కు సర్కారు మంగళం
- ఉద్యోగులు శిక్షణ పొందాలంటే బాపట్లకు వెళ్లాల్సిందే..
- ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగుల మండిపాటు



ఒంగోలు ఆర్‌డీఓ కార్యాలయ ఆవరణలోని డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్ మూతపడిన దృశ్యం

ఒంగోలు టౌన్: ప్రభుత్వ ఉద్యోగులకు పునశ్చరణ తరగతుల కోసం ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్‌కు చంద్రబాబు సర్కారు మంగళం పాడింది. రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్న ట్రైనింగ్ సెంటర్‌ను ప్రభుత్వం మూతవేసింది. ఇకపై ప్రభుత్వ ఉద్యోగులు శిక్షణ పొందాలంటే బాపట్లకు వెళ్లాల్సిన పరిస్థితిని కల్పించింది. జిల్లా కేంద్రంలో అందుబాటులో ఉన్న ట్రైనింగ్ సెంటర్‌ను తీసుకువెళ్లి బాపట్లలో విలీనం చేయడంపై ఉద్యోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జనవరి 1వ తేదీ నుంచి డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్‌ను మూసివేస్తూ జిల్లాలోని ఉద్యోగులకు చంద్రబాబు సర్కారు నూతన సంవత్సర కానుక ఇచ్చిందంటూ ఉద్యోగస్తులు పెదవి విరుస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ట్రైనింగ్ సెంటర్ పోతే తిరిగి రాదన్న విషయాన్ని కూడా ఉద్యోగస్తులు ప్రస్తావిస్తున్నారు.

ఒంగోలు టు బాపట్ల

ఒంగోలు ఆర్‌డీఓ కార్యాలయ ఆవరణలో దాదాపు రెండు దశాబ్దాల క్రితం హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర విభజనకు ముందు వరకు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ సంస్థగా డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్‌ను పిలిచేవారు. రాష్ట్ర విభజన అనంతరం ఈ ట్రైనింగ్ సెంటర్‌ను హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌గా ప్రభుత్వం మార్చివేసింది. డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్‌లో డిస్ట్రిక్ట్ మేనేజర్, టైపిస్టు కం కంప్యూటర్ ఆపరేటర్, ఆఫీసు సబార్డినేట్ పోస్టులు ఉన్నాయి. డిస్ట్రిక్ట్ మేనేజర్ పోస్టును రిటైర్డు తహసీల్దార్‌తో, మిగిలిన పోస్టులను ఔట్ సోర్సింగ్ కింద నియమించారు. డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్‌ను ఉన్నపలంగా బాపట్లలోని రీజినల్ ట్రైనింగ్ సెంటర్‌లో విలీనం చేస్తూ ప్రస్తుత డైరెక్టర్ జనరల్ చక్రపాణి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులకు ఒంగోలులోని డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్‌కు పునశ్చరణ తరగతులకు వస్తే టీఏ, డీఏలు ఉండవు. అలాంటిది జిల్లాను వదిలి బాపట్లలో రెండు లేదా మూడు రోజులు శిక్షణ పొందాలంటే ఉద్యోగులు వెనుకాడే పరిస్థితులు నెలకొన్నాయి.

పునశ్చరణ పాట్లు

రాష్ట్ర ప్రభుత్వం రకరకాల జీఓలను జారీ చేస్తూ ఉంటుంది. కొత్తకొత్త విధివిధానాలను తెరపైకి తీసుకువస్తుంటుంది. ఇలాంటి వాటిని ప్రభుత్వ ఉద్యోగులు వెంటనే అందుకోలేరన్న ఉద్దేశంతో అన్ని జిల్లాల్లో డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఈ ట్రైనింగ్ సెంటర్ల ద్వారా.. ప్రభుత్వం జారీ చేస్తున్న జీఓలు, విధి విధానాలు, కార్యాలయాల్లో పనిచేసే సమయంలో ప్రజలతో సత్సంబంధాలను ఏవిధంగా పెంచుకోవాలి, పై అధికారులతో ఏవిధంగా ఉత్తర ప్రత్యుత్తరాలు తెలియజేయాలి తదితర విషయాలపై ప్రభుత్వ ఉద్యోగులకు శిక్షణ ఇస్తారు. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం పూటకో ఉత్తర్వులను జారీచేస్తూ ఉద్యోగులపై మరింత ఒత్తిడిని పెంచుతోంది. ఈ ఒత్తిడిని తట్టుకోవాలంటే ఉద్యోగులకు పునశ్చరణ తరగతులు తప్పనిసరి. ప్రభుత్వంలోని వివిధ కేడర్లలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన వారితో రెండు మూడు రోజులపాటు ఉద్యోగులకు శిక్షణ ఇచ్చి వారిని రాటుదేల్చడంలో డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్ ఎంతగానో దోహదపడుతుంది. అదేవిధంగా ఏపీపీఎస్సీ, డీఎస్సీ, కారుణ్య నియామకాల కింద ఉద్యోగాల్లో చేరిన వారికి కూడా డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్ ఆసరాగా ఉంటుంది. జీఓలను ఏవిధంగా అర్థం చేసుకోవాలి.. వాటి అమలుకు ఫైల్ ఏవిధంగా పెట్టాలి తదితర అంశాలపై ఉద్యోగులకు అనుభవజ్ఞులతో శిక్షణ ఇప్పిస్తారు. ఇంతటి ప్రాధాన్యత ఉన్న డీటీసీ ఇప్పుడు జిల్లాలో లేదు. ఇక మీదట ఉద్యోగులంతా బాపట్లకు పోయిరావాల్సిందే.

6న త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు

తిరుపతి అర్బన్: ప్రముఖ వాగ్గేయకారుడు, కర్నాటక సంగీత సామ్రాట్ శ్రీత్యాగరాజస్వామి వారి 171వ ఆరాధనోత్సవాలను ఈనెల 6వ తేదీ స్వస్థలమైన అర్ధవీడు మండలం కాకర్లలో నిర్వహించనున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు. ఇందుకోసం టీటీడీ మ్యూజిక్ కాలేజీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. వాగ్గేయకార వైభవం కార్యక్రమాల్లో భాగంగా టీటీడీ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. కాకర్లలోని త్యాగరాజస్వామి ధ్యాన మందిరంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు, ఎస్వీ మ్యూజిక్ కాలేజీ అధ్యాపకులు సంయుక్తంగా త్యాగరాజస్వామి పంచరత్న కృతులను గానం చేస్తారని తెలిపారు. అలాగే తిరుపతిలోని ఎస్వీ మ్యూజిక్ కాలేజీ ఆవరణంలో ఆరోజు ఉదయం 8.30 గంటలకు త్యాగరాజస్వామి వారి పంచలోహ విగ్రహానికి పంచామృతాభిషేకం, పూజలు నిర్వహించనున్నారు. అనంతరం మేళతాళాలతో నగర సంకీర్తనగా మహతి కళాక్షేత్రానికి చేరుకుంటారు.

ఉదయం 9గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిరంతరాయంగా సంగీత కార్యక్రమాలు జరగనున్నాయి. మ్యూజిక్ కాలేజీ ప్రిన్సిపాల్ పద్మావతి ఆధ్వర్యంలో త్యాగరాజస్వామి ఉత్సవాలు జరగనున్నాయి.

హోరాహోరీగా ఎడ్ల పందేలు



ఉత్కంఠగా జరుగుతున్న బండ లాగుడు పోటీలు

ప్రత్తిపాడు: నియోజకవర్గ కేంద్రం ప్రత్తిపాడులో ఒంగోలు గిత్తల బండ లాగుడు పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. నూతలపాటి పెదమస్తానమ్మ, గింజుపల్లి తిరపతమ్మ క్రీడా ప్రాంగణంలో గింజుపల్లి పెదబాపయ్యచౌదరి మెమోరియల్ ఒంగోలు జాతి గిత్తల రాష్ట్రస్థాయి బండలాగుడు ప్రదర్శన పోటీల్లో భాగంగా బుధవారం ఆరుపళ్ల విభాగం, వ్యవసాయ విభాగాల్లో పోటీలు జరిగాయి. ఆరుపళ్ల విభాగంలో విజేతల వివరాలను నిర్వాహకుడు నూతలపాటి పరమేశ్వరరావు ప్రకటించారు. సాయంత్రం వ్యవసాయ విభాగం పోటీలను ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు, పర్చూరు మాజీ ఎమ్మెల్యే డి.శివరావులు ప్రారంభించారు.

ఆరుపళ్ల విభాగంలో..

ఆరు పళ్ల విభాగంలో కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల నుంచి పది జతల ఎడ్లు పోటీల్లో పాల్గొన్నాయి. కృష్ణాజిల్లా ఘంటసాల గ్రామానికి చెందిన మేకా కృష్ణమోహన్ (ఒక గిత్త), వేమూరి మౌర్యచంద్ర (ఒక గిత్త)ల జత 4723.2 అడుగులు లాగి ప్రథమ స్థానాన్ని, ప్రకాశం జిల్లా టంగుటూరు గ్రామానికి చెందిన మక్కెన కోటేశ్వరరావు (ఒక గిత్త), పిక్కిలి తేజశ్విని (ఒక గిత్త)ల జత 4374.1 అడుగులు లాగి ద్వితీయ స్థానం, కృష్ణాజిల్లా గన్నవరం మండలం మెట్లపల్లి గ్రామానికి చెందిన చిలకపాటి రాజీవ్ జత 4259.4 అడుగులు లాగి తృతీయ స్థానాన్ని సాధించాయి. గుంటూరుకు చెందిన సోమిశెట్టి ఆంజనేయులు (ఒక గిత్త), కృష్ణాజిల్లా దాలిపర్రుకు చెందిన బొందలపాటి కోటేశ్వరరావు (ఒక గిత్త)ల జత 4185.7 అడుగులు లాగి నాల్గో స్థానంలో నిలిచాయి. గుంటూరు జిల్లా రాజుపాలెం మండలం గణపవరం గ్రామానికి చెందిన దగ్గుబాటి అనిల్‌కుమార్ చౌదరి జత 4080.6 అడుగులు లాగి ఐదో స్థానాన్ని, గుంటూరు జిల్లా తెనాలి మండలం బుర్రిపాలెం గ్రామానికి చెందిన శాఖమూరి రఘుపతిరావు గిత్తలు 3741.7 అడుగులు లాగి ఆరో స్థానాన్ని సాధించాయి. గుంటూరు జిల్లా నాదెండ్ల మండలం గణపవరం గ్రామానికి చెందిన కామేపల్లి బ్రహ్మనాయుడు (ఒక గిత్త), బొల్లాపల్లి మండలం హనుమాపురం గ్రామానికి చెందిన కౌతావత్ బుద్ధానాయక్ (ఒక గిత్త)ల జత 3500 అడుగులు లాగి ఏడో స్థానాన్ని కైవసం చేసుకున్నాయి.

Praja Sankalpa Yaatra

రైతు బతుకుల్లో... పాలు పొంగిస్తా!

చితికిపోయాం భయ్యా



'భయ్యా.. ఢిల్లీలో చదువుకుంటూ రంజాన్ సెలవులకు ఇంటి కొచ్చా. స్కూటర్‌లో వెళుతూ యాక్సిడెంట్ అయ్యింది. కొన్ని రోజులకు ఇన్‌ఫెక్షన్ అని రెండు కాళ్లపై ఉన్న చర్మం తీసేశారు. బెంగళూరులో ఇప్పటికే ఆస్పత్రులకు రూ.5 లక్షల వరకు ఖర్చు పెట్టేశాం. ఆరోగ్యశ్రీకార్డు చూపిస్తే పనిచేయదని చెప్పినారు. మా అమ్మానాన్న డబ్బులు ఖర్చుపెట్టి చూపించే పరిస్థితి లేదు. ఆదుకోండి..భయ్యా' అంటూ చింతపర్తికి చెందిన ఇర్ఫాన్‌ఖాన్ జననేతకు విన్నవించారు. – చిత్తూరు అర్బన్

డైరీ ఆవిష్కరణ



వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ డైరీని వాయల్పాడు మండలం బీద వాండ్లపల్లెలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా అటువైపు పాదయాత్రగా వెళ్తున్న జగనన్నను టీచర్స్ ఫెడరేషన్ నాయకులు కలిశారు. డైరీ ఆవిష్కరించాలని కోరారు. అనంతరం హెల్త్‌కార్డ్, సీపీఎస్ విధానం వంటి పలు సమస్యలను జననేత దృష్టికి తీసుకొచ్చారు. – సాక్షి, చిత్తూరు

ఇండ్లు, పింఛన్లు ఇవ్వలేదు సామీ



వాయల్పాడు మండలం యక్కవాండ్ల పల్లెకి చెందిన వృద్ధులు పాదయాత్రలో జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. అన్ని అర్హతలున్నా పింఛన్లు, ఇండ్లు ఇవ్వకుండా ప్రభుత్వం తమను వేధిస్తోందని ఫిర్యాదు చేశారు. పేద లందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. – సాక్షి, చిత్తూరు

'ఆయుష్షు' పోయిండి



'సారూ.. ఆయుష్షు వైద్య విభాగంలో స్వీపర్ కమ్ నర్సింగ్‌గా పనిచేస్తున్నాం. మా సెంటర్‌లో డాక్టర్ చనిపోతే ప్రభుత్వం ఆ పోస్టును భర్తీ చేయలేదు. పైగా డాక్టర్ లేనందున మీకింక పనిలేదని చెబుతా ఉండారు. నెలకు రూ.6,700 వేతనంతో పనిచేస్తా ఉండాం. రెండేళ్లుగా జీతాలు కూడా ఇవ్వలేదు' అంటూ ఎర్రావారిపాళెం ఆయుష్ డిస్పెన్సరీలో పనిచేస్తున్న గిరిబాబు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి విన్నవించారు. పీలేరు నియోజకవర్గం చింతపర్తి వద్ద ప్రజాసంకల్పయాత్రలో జననేతకు వినతిపత్రం అందచేశారు. – చిత్తూరు అర్బన్

మా బతుకుల్లో వెలుగు లేదన్నా..



పలమనేరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణంతో తమ బతుకుల్లో వెలుగు లేకుండా పోయిందని కలికిరి మండలంలోని పలువురు మైనారిటీలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. మైనారిటీల తరఫున న్యామతుల్లా మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు న్యాయం జరిగిందన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ఎన్నో పేద కుటుంబాలకు మేలుజరిగిందన్నారు. పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఓసీ జాబితాలో ఉండి ఆర్థికంగా కష్టాలు పడుతున్న పఠాన్, సయ్యద్, మొఘల్ కులాలను బీసీ–ఈ జాబితాలోకి చేరిస్తే తమ పిల్లలు బాగుపడుతారని విన్నవించారు.

వినతులు వింటూ..



చింతపర్తిలో సమస్య చెబుతున్న అవ్వ..

• జ'గ'నానందం!



అభిమాన నేత కోసం ఎదురు చూస్తున్న చిన్నారులు

• ప్రగతి సారథి నీవే



మహిళా కండక్టర్ల సమస్యలు తెలుసుకుంటూ..

• పోటెత్తిన అభిమానం



పోటేకులవారిపల్లె వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ..

• రాఖీ బంధం



• ఆప్యాయ పలకరింత



చింతపర్తిలో ఆప్యాయంగా పలకరిస్తూ..



అవ్వా బాగున్నావా..



భయ్యా..! ఇవీ మా సమస్యలు



అవ్వా..! మంచిరోజులొస్తాయ్..



చల్లంగుండు బేటా!



అన్నా..! హ్యాపీ న్యూ ఇయర్



జెండాచేతబట్టి గుర్రంపై యువత స్వాగతం

చిత్తూరు జిల్లా కలికిరిలో జరిగిన బహిరంగ సభ వేదికపైకి అభిమానుల మధ్య నుంచి వెళ్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి





మెరిసిన సంతోషం

నాలుగేళ్ల పాలన
నలిగిపోతున్న రైతన్న
అప్పుల కుప్పే తోడన్నా..
పాడి బతుకుకు దిక్కు లేదన్నా..
జిల్లాలో కర్షకుడి దీన స్థితి చూడన్నా..
అంటున్న.. అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తానని..
శ్రమజీవుల ముఖంలో చిరునవ్వు చూస్తానని..
జననేత ఇచ్చిన భరోసా కొండంత ధైర్యాన్నిచ్చింది.

కలికిరి సమీపంలో రాజన్న బిడ్డకు అభివాదం చేస్తున్న స్థానికులు



చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలో బుధవారం సాగిన ప్రజాసంకల్ప యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.



ఉరిమిన ఉత్సాహం : చింతపర్తి వద్ద డప్పు కొడుతున్న యువత



గండబోయనపల్లె శివారులో పాదయాత్రగా వస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి